www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 172 | శుక్రవారం 16, ఫిబ్రవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00




తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విధాన పర మార్పులు చేస్తుంది. రాష్ట్రం పేరు తెలంగాణ స్టేట్‌ను టీజీగా మార్చిన సంగతి తెలిసిందే. చిహ్నాలను మారుస్తానని స్పష్టం చేసి ంది. రాష్ట్రంలో కొన్ని నగరాల పేర్లు మార్చాలని డిమాండ్ వస్తోంది. ఆ నగరాల పేర్ల మార్పునకు సంబంధించి తెలంగాణ అసెంబ్లీలో బీజేపీ సభ్యుడు ప్రతిపాదన చేశారు.



2 లో..

గొప్ప సంఘసంస్కర్త, గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు గురువారం తెలంగాణ భవన్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. సేవాలాల్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.



2 లో..

# త్వరలో గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల చేస్తాం



- ఒక రైతు బిడ్డ ముఖ్యమంత్రి అయితే.. కెసిఆర్ తట్టుకోలేకపో తున్నాడు
- కాంగ్రెస్ గెలుపులో నిరుద్యోగుల కృషి మరువలేనిది
- ఉద్యోగాల భర్తీపై మా ప్రభుత్వం దృష్టి
- కాంగ్రెస్ వచ్చిన 70 రోజుల్లోనే 25వేల ఉద్యోగాలను భర్తీ
- ఉద్యోగ నియామక పత్రాలను అందచేసిన సిఎం రేవంత్‌రెడ్డి

వివరాలు 2 లో..



## టీఎస్పీఎస్సీ ప్రక్షాళనకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

ఉద్యోగ నియామకాలు, ఉద్యోగ ప్రవేశ పరీక్షలు సమర్థవంతంగా నిర్వహిస్తున్న యూపీఎస్సీతోపాటు ఇతర రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పనితీరును అధ్యయనం చేసి సవివరమైన నివేదిక సమర్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నియామకాలు, నోటిఫికేషన్లకు సంబంధించి మంగళవారం సచివాలయంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... న్యూ ఢిల్లీలోని యూపీఎస్సీతో సహా పలు రాష్ట్రాలకు ఉన్నతాధికారుల బృందాన్ని పంపి అక్కడి నియామకాల ప్రక్రియపై అధ్యయనం చేసి నివేదిక రూపొందించి సమర్పించాలని ఆదేశించారు.

## కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై వాస్తవాలు బయటపెట్టిన కాగ్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో కాగ్ రిపోర్టును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివరాలను కాగ్ రిపోర్ట్ పొందుపరిచింది. డీపీఆర్‌లో రూ.63,352 కోట్లు చూపెట్టగా అంచనా వ్యయం రూ.1,06,000 కోట్లకు పెంచారని, ప్రస్తుత నిర్మాణం వరకు 14 లక్షల ఎకరాలకు ఆయకట్టు ఉందని కాగ్ తన నివేదికలో పేర్కొంది. మొత్తం ఈ ప్రాజెక్టు పూర్తయ్యే నాటికి రూ.1,47,427 కోట్లు ఖర్చు అవుతుందని పేర్కొంది. ప్రాజెక్టు నుంచి ఊహించిన ప్రయోజనాలను ఎక్కువ చూపెట్టారని కాగ్ రిపోర్ట్ తెలిపింది. ప్రాజెక్టు వార్షిక ఖర్చులు తక్కువ చూపారని, కాళేశ్వరం ప్రాజెక్ట్ నీటి అమ్మకం ద్వారా రూ.1019కోట్ల ఆదాయాన్ని అంచనా వేశారని, ప్రాజెక్టు కోసం భారీగా రుణాలు సేకరించినట్టు కాగ్ రిపోర్టు పేర్కొంది.



## వేరుశనగ రైతుల సమస్యను తక్షణమే పరిష్కరించాలి

### కౌన్సిల్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

వేరుశనగ రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఆ పంటకు కనీస మద్ధతు ధర కల్పించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. గురువారం కౌన్సిల్‌లో ఈ అంశాన్ని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యేకంగా ప్రస్తావించారు. సీఎం సొంత జిల్లా అయిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న జడ్చర్ల, అచ్చంపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్లలో వేరశనగ రైతులు తీవ్ర ఆందోళన చేస్తున్నారని తెలిపారు. ఆ పంటకు క్వింటాలుకు రూ.6377 కనీస మద్ధతు ధర ఉండగా..వ్యాపారస్తులు సిండికేట్ అయ్యి రూ.5 వేలలోపు కొనుగోలు చేస్తున్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు. రైతులను వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేరుశనగ పంటకే కాకుండా అన్ని పంటలకు కనీస మద్ధతు ధర కంటే తక్కువ ధర ఉంటే రూ.500 బోనస్ ఇస్తామని ప్రభుత్వం చెప్పి ందని, కాబట్టి కనీస మద్ధతు ధర కల్పిస్తారా లేదా బోనస్ ఇస్తారా అన్న విషయంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.



## అందుకే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు..

వార్త 2లో



## హరీశ్‌రావు వ్యాఖ్యలు కేసీఆర్, కేటీఆర్‌కు వెన్నుపోటు పొడిచేలా ఉన్నాయి

- కేసీఆర్‌ను వ్యతిరేకించి వస్తే అందుకు సపోర్ట్ చేస్తాం
- బీఆర్ఎస్ నాలుగు పార్టీలు అవుతుంది
- మంత్రి కోమటిరెడ్డి

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గురువారం అసెంబ్లీ లాబీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడారు. హరీశ్ రావు వ్యాఖ్యలు కేసీఆర్, కేటీఆర్‌కు వెన్నుపోటు పొడిచేలా ఉన్నాయన్నారు.

2లో

## రాజ్యసభకు రేణుకా, అనిల్‌లు నామినేషన్లు

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రేణుకాచౌదరి, అనిల్ కుమార్ యాదవ్‌లు రాజ్యసభకు నేడు నామినేషన్ దాఖలు చేశారు. టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ నేత దీపాదాస్ మున్షీ సమక్షంలో అసెంబ్లీ రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. మూడు సెట్లుగా నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రులు తుమ్మల, పొంగులేటి, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు.





## ఎన్నికల బాండ్ల చెల్లుబాటుపై సుప్రీం సంచలన తీర్పు

వార్త 2లో



## లంచాలు, కమిషన్లు తీసుకునేందుకే ఎన్నికల బాండ్లు

వార్త 2లో

# ఆ నాలుగు నగరాల పేర్లు మార్చండి..

## తెలంగాణ ప్రభుత్వాన్ని కోరిన బీజేపీ ఎమ్మెల్యే

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విధాన పర మార్పులు చేస్తుంది. రాష్ట్రం పేరు తెలంగాణ స్టేట్‌ను టీజీగా మార్చిన సంగతి తెలిసిందే. చిహ్నాలను మారుస్తానని స్పష్టం చేసి ంది. రాష్ట్రంలో కొన్ని నగరాల పేర్లు మార్చాలని డిమాండ్ వస్తోంది. ఆ నగరాల పేర్ల మార్పునకు సంబంధించి తెలంగాణ అసెంబ్లీలో బీజేపీ సభ్యుడు ప్రతిపాదన చేశారు.

**ఆ నాలుగు నగరాలు ఇవే..**

బీజేపీ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గురువారం అసెంబ్లీలో మాట్లాడుతూ.. కొన్ని నగరాల పేర్లను మార్చాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్ పేరును భాగ్యనగరంగా మార్చాలని సూచించారు. భాగ్యలక్ష్మి గుడి పేరుతో భాగ్యనగరం అనే పేరు వచ్చిందని చరిత్రకారులు చెబుతారు. బాగ్ నగర్ అంటారని కొందరు, భాగమతి అని మరికొందరు చెబుతారు. హైదరాబాద్ పేరు మార్పు గురించి ఇదివరకు చాలా మంది నేతలు కూడా ప్రతిపాదించారు. నిజామాబాద్ పేరును ఇందూరుగా మార్చాలని బీజేపీ ఎమ్మెల్యే సూర్య నారాయణ అభిప్రాయ పడ్డారు. ఇదివరకు నిజామాబాద్ పేరు ఇందూరుగా ఉండేది. ఆ తర్వాత దానిని నిజామాబాద్‌గా మార్చారు. ఆదిలాబాద్ పేరును ఎదులాపురంగా మార్చాలని కోరారు. వరంగల్ పేరును ఓరుగల్లుగా మార్చాలని సూచించారు. ఈ నాలుగు నగరాల పేర్లను మార్చేలా చూడాలని రేవంత్ ప్రభుత్వాన్ని సూర్య నారాయణ సూచించారు.

# తెలంగాణ భవన్‌లో ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

గొప్ప సంఘసంస్కర్త, గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు గురువారం తెలంగాణ భవన్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. సేవాలాల్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలు మత్తు పానియాలు, హింసకు దూరంగా ఉండాలని సేవాలాల్ పిలుపునిచ్చారన్నారు. యావత్ భారతదేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త సేవాలాల్ మహరాజ్ అని అభివర్ణించారు. సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అలాంటి మహనీయులు చూపిన మార్గంలో పయనించి దేశాభివృద్ధి పాటు పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు సత్య వతి రాథోడ్, కొప్పుల ఈశ్వర్, ఎంపీ మాలోతు కవిత, వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అందుకే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు..

## రాయ్‌బరేలీ ప్రజలకు సోనియా లేఖ

**న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ అధినాయకురాలు సోనియా గాంధీ తన నియోజకవర్గమైన ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ ప్రజలకు గురువారం భావోద్వేగంతో కూడిన లేఖ రాశారు. ఆరోగ్యం, వయస్సు పైబడటంతో వచ్చే సమస్యల కారణంగా రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని తెలిపారు. 'నేను ఇవాళ ఏ స్థాయిలో ఉన్నా అదంతా మీ వల్లనే అని గర్వంగా చెబుతున్నా. మీ నమ్మకాన్ని గౌరవించడానికి ఎల్లప్పుడూ నా వంతు కృషిచేశా. ఇప్పుడు ఆరోగ్యం, వయస్సు సమస్యల కారణంగా రానున్న లోక్‌సభ ఎన్నికల్లో నేను పోటీ చేయడం లేదు. ఈ నిర్ణయం తర్వాత మీకు నేరుగా సేవ చేసే అవకాశం ఉండదు. కానీ నా హృదయం, ఆత్మ ఎప్పుడూ మీతోనే ఉంటాయి' అని హిందీలో రాసిన ఆ లేఖలో పేర్కొన్నారు. కాగా, 2004 నుంచి వరుసగా రాయ్‌బరేలీ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న 77 ఏళ్ల సోనియా గాంధీ, తన కుటుంబ సభ్యుల్లో ఒకరు ఆ స్థానం నుంచి పోటీ చేసే అవకాశం ఉందని పరోక్షంగా తెలిపారు. 'గతంలో మాదిరిగానే భవిష్యత్తులోనూ నాకు, నా కుటుంబానికి మీరు అండగా ఉంటారని నాకు తెలుసు' అని ఆ లేఖలో పేర్కొన్నారు. కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలైన సోనియా గాంధీ, రాజస్థాన్ నుంచి రాజ్యసభ స్థానానికి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు.

# లంచాలు, కమిషన్లు తీసుకునేందుకే ఎన్నికల బాండ్లు

## మోదీ సర్కార్‌పై రాహుల్ గాంధీ ఫైర్

**న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :**

ఎన్నికల బాండ్ల జారీని నిలిపివేయాలని సుప్రీంకోర్టు గురువారం ఆదేశించిన క్రమంలో ఈ అంశంపై కాంగ్రెస్ అగ్రనేత, ఆ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యంగా రాహుల్ విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం లంచాలు, కమిషన్లకు మాధ్యమంగా ఉపయోగపడిందని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. నరేంద్ర మోదీ మరో అవినీతి విధానాలకు ఇప్పుడు మరో నిదర్శనం ప్రజల ముందు బట్టబయలైంది. లంచాలు, కమిషన్లు తీసుకునేందుకు సాధనంగా మోదీ ప్రభుత్వం ఎన్నికల బాండ్లను తీసుకువచ్చిందని రాహుల్ ఆరోపించారు.సర్వోన్నత న్యాయస్థానం ఉత్తర్వులతో



ఈ విషయం స్పష్టమైందని అన్నారు. కాగా, ఎలక్టోరల్ బాండ్లపై ఇవాళ సుప్రీంకోర్టు తీర్పును వెలువరించింది. సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని అయిదుగురు సభ్యుల ధర్మాసనం ఆ తీర్పును ఇచ్చింది. కేంద్ర సర్కారు ప్రవేశపెట్టిన ఎలక్టోరల్ బాండ్ల స్కీమ్‌కు చట్టబద్ధత ఉంటుందా లేదా అన్న పిటీషన్లపై కోర్టు తీర్పును వెలువరించింది. బ్లాక్ మనీ సమస్యను పరిష్కరించేందుకు పోల్ బాండ్స్ స్కీమ్ ఒక్కటే పరిష్కారం కాదు అని కోర్టు పేర్కొన్నది.జస్టిస్ సంజీవ్ ఖన్నా, బీఆర్ గవాయి, జేబీ పర్దివాలా, మనోజ్ మిశ్రాలు ఆ ధర్మాసనంలో ఉన్నారు.ఎలక్టోరల్ బాండ్ల స్కీమ్ రాజ్యాంగ వ్యతిరేకమని సీజేఐ చంద్రచూడ్ తెలిపారు. ఆర్పీఏ, ఐటీ చట్టంలో 29(1)సెక్షన్ సవరణ రాజ్యాంగ వ్యతిరేకం అవుతుందన్నారు. ఎలక్టోరల్ బాండ్లను జారీ చేసే బ్యాంకులు తక్షణమే బాండ్లను నిలిపివేయాలని కోర్టు తన తీర్పులో తెలిపింది. నిధులు అందుకున్న రాజకీయ పార్టీలు వివరాలను ఎస్‌బీఐ బ్యాంకు వెల్లడించాలని కోర్టు కోరింది. మార్చి 6వ తేదీలోగా ఎన్నికల సంఘానికి ఆ వివరాలను ఇవ్వాల్సి ఉంటుంది. ప్రతి బాండ్‌కు చెందిన వివరాలను ఎస్బీఐ వెల్లడించాలి.

# కబ్జా కోరల్లో దూలపల్లి లింగయ్య చెరువు..

**బఫర్ జోన్ లో ఏకంగా డ్రైనేజ్ పైపులతో రోడ్డు మార్గం చేసి మెన్ హెూల్ కట్టేశారు.**

**అలుగు దగ్గర..**

**లింగయ్య చెరువుకు బఫర్ జోన్ లో కబ్జాకు రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు సహకరించినట్టేనా..?**

**కబ్జాకు బలైపోతున్న లింగయ్య చెరువు.కబ్జాదారుల అక్రమాలకు**

**చెక్ పెట్టేది ఎవరు..?**







**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

మొద్దు నిద్రలో ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు చేతులు కాలాక ఆకులు పట్టునట్టుగా. సామెతగా అధికారుల పనితీరు ఉందని పలువురు విమర్శిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర లో ప్రభుత్వం చేపడుతున్న. పర్యావరణ. పరిరక్షణకు పకడ్బందీగా.భూ సవరణలో రాష్ట్ర.ప్రభుత్వం నీటి వనరులకు పరిరక్షించుకోవాలని పలు సభలు సందర్భాలలో విన్నాం కానీ. దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలో. దూలపల్లి లింగయ్య చెరువు.సర్వేనెంబర్ 21ఈ చెరువు విస్తరణ 20 ఎకరాల.14 గుంటల చెరువు బఫర్ జోన్ లో ఏకంగా డ్రైనేజ్ పైపులతో రోడ్డు మార్గం చేసి మెన్ హెూల్ కట్టేశారు. ప్రక్కన మట్టి కుప్పలతో పూడ్చివేతలు చేపట్టారు. ఇంత తతాంగం జరుగుతున్న కూడా రెవెన్యూ ఇరిగేషన్ మున్సిపల్ అధికారులు కు ముడుపులతో ములక్కాత్ అయినట్టేనా..? చర్యలు చేపట్టకపోవడం. పలు అనుమానాలకు తావిస్తుందని వినికిడి. లింగయ్య చెరువు బఫర్ జోన్ లో కొంపల్లి మున్సిపల్ అధికారులు డ్రైనేజ్ పైపులు వేయడం ఏమిటని గ్రామస్తులు.వి స్తున్నారు.. మున్సిపల్ కమిషనర్ వివరణ : కోరగా చెరువు దగ్గర పని ఆపేసాం కానీ అక్కడ మొత్తానికి చూస్తే మాత్రం పైపులు డ్రైనేజీ మెన్ హెూల్ మొత్తం కంప్లీట్ గా. పనులు పూర్తి చేశారు..రెవెన్యూ ఇన్స్పెక్టర్ భారతి వివరణ : కోరగా కమిషనర్ కు పనులు నిలిపివేయాలి చెప్పాం ఎప్పుడో అని తెలిపారు. కానీ అక్కడ చూస్తే మాత్రం పూర్తిగా పనులు కంప్లీట్ అయిపోయాయి అంటే ఈ తత్తంగమంతా ఈ అధికారుల కనుసంధానంలో జరిగిందని విమర్శలు వెళ్ళు వెతుతున్నాయి. ఏది ఏమైనా అధికారులు స్పందించి వేసిన పైపులు తీస్తారా. లేదా కబ్జాదారుల పై చర్యలు తీసుకుంటారా లేదా అనేది ఇప్పటికైనా చెరువులు కాపడవలసిన బాధ్యత ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు పట్టించుకోని చెరువును కబ్జా కాకుండా కాపాడాలని దూలపల్లి ప్రజలు కోరుతున్నారు..

# త్వరలో గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల చేస్తాం

**ఒక రైతు బిడ్డ ముఖ్యమంత్రి అయితే..కెసిఆర్ తట్టుకోలేకపో తున్నాడు**

**కాంగ్రెస్ గెలుపులో నిరుద్యోగుల కృషి మరువలేనిది**

**ఉద్యోగాల భర్తీపై మా ప్రభుత్వం దృష్టి**

**కాంగ్రెస్ వచ్చిన 70 రోజుల్లోనే 25వేల ఉద్యోగాలను భర్తీ**

**ఉద్యోగ నియామక పత్రాలను అందచేసిన సిఎం రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ గెలుపులో నిరుద్యోగుల కృషి మరువలేనిదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నూతనంగా ఎంపికైన 2వేల మంది గురుకుల టీచర్స్, లైబ్రేరియన్ల అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను సిఎం రేవంత్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగులు ఉద్యోగాల కోసం కొట్లాడారని.. ఎంతో మంది విద్యార్థులు అమరులయ్యారని చెప్పారు. గత ప్రభుత్వం ఉద్యోగ నియామకాలను చేపట్టకుండా విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని సిఎం విమర్శించారు. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేసి.. కొత్త బోర్డును నిమమించామని తెలిపారు. ఉద్యోగాల భర్తీపై మా ప్రభుత్వం దృష్టి పెట్టిందని.. త్వరలోనే గ్రూప్ 1 ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ వచ్చిన 70 రోజుల్లోనే 25వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. ఒక రైతు బిడ్డ ముఖ్యమంత్రి అయితే..కెసిఆర్ తట్టుకోలేకపోతున్నాడని రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు.

# కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం నాడు ఆయన రామన్నపేట పట్టణంలో 20 లక్షలు, సిరిపురం గ్రామంలో 10 లక్షలు, వెల్లంకి గ్రామంలో 20 లక్షల రూపాయల సీసీ రోడ్డు పనులకు సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణాల, గ్రామాల రూపురేఖలను మార్చి ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులను తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. ప్రజా సంక్షేమం విషయంలో ప్రభుత్వం రాజీపడే ప్రసక్తి లేదన్నారు. నకిరేకల్ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పున్న లక్ష్మి జగన్మోహన్ ,ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రేహాన్, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, జిల్లా నాయకులు గంగుల వెంకట రాజిరెడ్డి,గుత్తా నర్సింహా రెడ్డి, పున్న రమేష్,జెల్లా వెంకటేశం, గోదాసు పృథ్వీరాజ్,తాటిపాముల శేఖర్, కనుతాల భాస్కర్ రెడ్డి,ఆయిటిపాముల పెద్దులు,రామిని రమేష్,ఎండి జమీరుద్దిన్,ఎడ్ల సురేందర్ రెడ్డి, నకిరేకంటి రవీందర్,ఎండి అక్రమ్, సాల్వేర్ లింగం ,నోముల ప్రవీణ్, కొంగరి భాస్కర్, గుంటోజి మధు, ఎన్ మధు, పరమేశ్, తదితరులు పాల్గొన్నారు.




# ఎన్నికల బాండ్ల చెల్లుబాటుపై సుప్రీం సంచలన తీర్పు

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్ల చెల్లుబాటుపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రాథమిక హక్కుల ఆర్టికల్ 19(1)(ఎ)ను అనుసరించి.. ఈ పథకం సమాచార హక్కును ఉల్లంఘిస్తుందని.. ఇది రాజ్యాంగ విరుద్ధమని ధర్మాసనం పేర్కొంది. అలాగే.. నల్లధనాన్ని అరికట్టేందుకు సమాచార హక్కును హరించడం సమంజసం కాదని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయ పడింది. ఈ మేరకు ఎలక్టోరల్ బాండ్స్ చెల్లుబాటు కాదం టూ ఏకగ్రీవ తీర్పును రాజ్యాంగ ధర్మాసనం వెల్లడించింది . "ఎలక్టోరల్ బాండ్స్ రాజ్యాంగ విరుద్ధం. ఇది ప్రాథమిక హక్కుల ఉల్లంఘనే. బ్లాక్ మనీ నిర్మూలనకు ఈ స్కీమ్ ఒక్కటే మార్గం కాదు. ఇంకా అనేక మార్గాలు ఉన్నాయి. రాజకీయ పార్టీలకు విరాళాలు అనేది క్విడ్ ప్రోకో కు దారి తీస్తుంది. విరాళాలు ఇచ్చిన వారి వివరాలు రహస్యంగా ఉంచడం తగదు. ఇది సమాచార హక్కు ఉల్లంఘన కిందకే వస్తుంది. రహస్య విరాళాలు ప్రాథమిక హక్కుల ఉల్లంఘన. కాబట్టి ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్‌ను రద్దు చేయాల్సిన అవసరం ఉంది" అని ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవ తీర్పు వెల్లడించింది. అదే సమయంలో ఎలక్టోరల్ బాండ్స్‌ను వెంటనే నిలిపివేయాలని.. వాటిని అమ్మకూడదని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. 2019 నుంచి ఇప్పటిదాకా జారీ చేసిన ఎలక్టోరల్ బాండ్స్ వివరాలను మూడు వారాల్లో(మార్చి 6వ తేదీలోగా) కేంద్ర ఎన్నికల సంఘానికి అందించాలని ఎస్బీఐను సుప్రీం ఆదేశించింది.

# హరీశ్ రావు వ్యాఖ్యలు కేసీఆర్, కేటీఆర్‌కు వెన్నుపోటు పొడిచేలా ఉన్నాయి

**కేసీఆర్‌ను వ్యతిరేకించి వస్తే అందుకు సపోర్ట్ చేస్తాం**

**బీఆర్ఎస్ నాలుగు పార్టీలు అవుతుంది**

**మంత్రి కోమటిరెడ్డి**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గురువారం అసెంబ్లీ లాబీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడారు. హరీశ్ రావు వ్యాఖ్యలు కేసీఆర్, కేటీఆర్‌కు వెన్నుపోటు పొడిచేలా ఉన్నాయన్నారు. సీఎం కావడానికి హరీశ్ రావు ప్లాన్‌లో ఉన్నట్టున్నారు అంటూ సెటైర్ వేశారు. కేసీఆర్‌ను వ్యతిరేకించి వస్తే అందుకు సపోర్ట్ చేస్తామని చెప్పారు. ఆ పార్టీ కవిత, హరీశ్, కేటీఆర్‌ల పేర్ల మీద విడిపోతుందని.. బీఆర్ఎస్‌లో నాలుగు పార్టీలు అవుతాయని వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు పార్టీలో ఎల్పీ లీడర్ కూడా కాలేదని, 20 మందితో ఆ పార్టీ లీడర్ కావాలని సవాల్ విసిరారు. కట్టె పట్టుకొని తిరుగుతున్న కేసీఆర్ పులి ఎట్లా అవుతారని, 60 కిలోలు ఉన్న వ్యక్తి పులి అయితే 86 కిలోలు ఉన్న తానేం కావాలని కోమటిరెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇంకో 20 ఏళ్లు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం, శాలువాతో సత్కరించిన దారావత్ రాములు నాయక్

**సూర్యాపేట జిల్లా బంజారా పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు**

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

గురువారంసూర్యాపేట రెడ్ హౌస్ లో మాజీమంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్



రాంరెడ్డి దామోదర్ రెడ్డి ని బంజారా పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు దారావత్ రాములు నాయక్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా ఇటీవల కాలంలో నూతనంగా ఎన్నికైన సూర్యాపేట జిల్లా మరియు నియోజకవర్గ బంజారా పాస్టర్స్ పెలోషిప్ నూతన కమిటీ సభ్యులు మర్యాద పూర్వకం గా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో వారిని సత్కరించినారు. ఈ కార్యక్రమం లో సూర్యాపేట నియోజకవర్గం అధ్యక్షులు పాస్టర్ గుగులోతు రవి నాయక్,పాస్టర్ రెవ. లాజర్ నాయక్ , జి.బాలాజీ నాయక్,డి.నాగు నాయక్, బి.సుధాకర్ నాయక్, బి.పౌలు నాయక్,బి.అనిల్ నాయక్ ఉన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ దత్తాత్రేయ వెంకటేశ్వర, ఆంజనేయ, గణపతి హెూమం

**అక్షిత, తిరుమలగిరి (సాగర్)**

తిరుమలగిరి మండలం, పిల్లిగుండ్ల తండా గ్రామంలోని పెద్దల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై శ్రీ శ్రీ శ్రీ దత్తాత్రేయ వెంకటేశ్వర, ఆంజనేయ, గణపతి స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.తదనంతరం గ్రామ దత్తాత్రేయ స్వామి పూజారి జటావత్ స్వామి మరియు గ్రామ పెద్దలు కోరిక మేరకు దేవాలయానికి యాభై వేల రూపాయలు



విరాళం ప్రకటించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి.. ఈ కార్యక్రమంలో భాగంగా బుసిరెడ్డి



పాండురంగారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఊరిలో గుడి,బడి వుంటేనే ఆ గ్రామం బాగుపడుతుందని అందరూ హిందూ ఆచార, వ్యవహారాలు పాటిస్తారని అన్నారు.అదేవిధంగా గ్రామంలోని పిల్లలు, పెద్దలు అందరూ భక్తి భావంతో కలిగివుండాలని కోరారు.ఇక్కడకి విచ్చేసిన గ్రామంలోని ప్రజలందరికీ నా ఆశీస్సులు ఎప్పుడూ వుంటాయని ధనిక,పేద తేడా లేకుండా అందరూ కలిసిమెలిసి జీవించాలని చెప్పడం జరిగింది.వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి,



తిరుమలగిరి సాగర్ యంపిటిసి వుట్లూరి రాజశేఖరరెడ్డి, తిరుమలగిరి సాగర్ సర్పంచ్ శాగం శ్రావణ్ కుమార్ రెడ్డి, షేక్ ముస్తాఫ,గ్రామ నాయకులు రూప్లా నాయక్,కృష్ణ నాయక్,బావుజి స్వామి,డా.సక్కు నాయక్,రవి నాయక్,గణేష్ రాథోడ్,జబ్బర్ నాయక్,రంగా నాయక్,చందర్ నాయక్,మంగా నాయక్, శంకర్ నాయక్, రవీందర్ నాయక్,సైదా నాయక్, జగదీష్,అనుముల కోటేష్, గజ్జల శివానంద రెడ్డి, ఇస్రం లింగస్వామి, మల్లిఖార్జున చారి, కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, సైదయ్య, బ్రహ్మయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు...

## రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు భాగస్వాములు కావాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్, అక్షిత బ్యూరో:**



రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు.గత నెల 15వ తేది మొదలుకొని నిన్నటి రోజున జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను విజయవంతంగా పూర్తియినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ మాసోత్సవాలను పురస్కరించుకోని వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో ట్రాఫిక్ విభాగంతో పాటు లా అండ్ ఆర్డర్ పోలీసులు పలుకార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. వరంగల్ కమిషనరేట్ పోలీసులు వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల్లో విధ్యార్థులు, ఆటోడ్రైవర్లు, సాధరణ పౌరులు, చిరు వ్యాపారులు, ట్రాక్టర్ డ్రైవర్లు, ఆర్టీసీ సిబ్బంది, ఉద్యోగస్తులకు, స్వచ్ఛంద సంస్థలు చెందిన వ్యక్తులకు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలతో పాటు, పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించేందుకుగా అవగాహన సదస్సులు, ర్యాలీలను ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా రోడ్డు ప్రమాదాల నివారణకై ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ పోలీసుల అధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు అవకాశాలు వున్న ప్రాంతాల ముందస్తు సూచికలు, నో ఎంట్రీ సూచిక బోర్డుల ఏర్పాటు, యూ టర్న్ బ్లికింగ్ ల్కెట్ల ఏర్పాటు, రోడ్డు మరమ్మత్తులు, డివైడర్ల ఎర్పాటు, భారీ వాహనాలకు వెనుక భాగంలో రేడియం స్టిక్కర్ ఎర్పాటు, అలాగే రాత్రి సమయాల్లో రోడ్డు ప్రమాదాలు తరుచుగా జరిగే ప్రాంతాల్లో రోడ్డుకు ఇరువుపైపుల రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా ఈ మాసోత్సవాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు, వాహన పత్రాలు, ల్కెసెన్సు తనీఖీ ముమ్మరరం జరిగిందని.ఈ మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీస్ అధికారులు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

## కవి రచయిత విశ్రాంత ఉపాధ్యాయుడు నల్లెల రాజయ్య మృతి

**వరంగల్, అక్షిత బ్యూరో:**



దివ్యాంగ యుద్ధనౌక, కవి, ఉపాధ్యాయుడిగా, సామాజిక కార్యకర్తగా, తన కవిత్వంతో సామాజిక సమస్యలను, తన పాటతో ప్రజా సమస్యలపై పోరాటం చేసి ప్రజల హృదయాలను చూరగొన్న మహనీయ మానవతా వాదినల్లేల రాజయ్య పరమపదించారు. గురువారం తెల్లవారు జామున అనారోగ్యం తో దావాఖానకు కు తీసుకెళ్లగా వారు మరణించినట్లు కుటుంబ సభ్యులు స్నేహితులు తెలిపారు రాజయ్య ఆకస్మిక మరణానికి రచయితలు,ఉపాధ్యాయులు హక్కుల,పోరాట నేతలు వివిధ రాజకీయ పార్టీల నేతలు పౌర స్పందన వేదిక వరంగల్ బాధ్యులు సంతాపం ప్రకటించారు.

## మండల కేంద్రంలో కుక్కల సంచారం ...భయపడుతున్న ప్రజలు

### గత రెండు సంవత్సరాల నుంచి చర్యలు చేపట్టని అధికారులు

**అక్షిత న్యూస్ మాదుగుల పల్లి:**






మండల కేంద్రంలో విపరీతంగా కుక్కలు సంపాదించడంతో ప్రజలు భయ ఆందోళన చెందుతున్నారు ప్రధాన వీధిలో ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో కథ కొన్ని నెలలుగా సంచరిస్తున్న పట్టించుకునే నాధుడు కరువయ్యాడు గుంపులు గుంపులుగా ఎక్కడ పడితే అక్కడ దర్శనం ఇవ్వడంతో ఒంటరిగా ప్రయాణించడానికి జనాలు భయపడుతున్నారు కుక్కలు అధికంగా చిన్నారులు, గొర్రెలు, మేకలు లేగ దూడలపై దాడులు పాల్పడుతున్నాయి మండల కేంద్రంలో రోజురోజుకు కుక్కలు విపరీతంగా పెరిగిపోవడం వలన రాత్రివేళలో జనాలు గృహాల్లో నుండి బయటకు ఒంటరిగా సహాయం సహరించడానికి భయపడుతున్నారు అలాగే వివిధ కార్యకర్తలపై మండలానికి వచ్చే ప్రజలు కూడా కార్యాలయాల్లో కుక్కలు గుంపులను చూసి భయభక్తులకు గురవుతున్నారు మండల కేంద్రంలో పాటు ఇందుగుల , పాములపాడు,కుక్కడం, ఆగా మోత్కూర్, కనేకల్లు, గుర్రప్పగూడెం కూడలి లో అధికంగా కుక్కలు సంచరిస్తున్నాయి గతంలో ప్రభుత్వం కుక్కలను నిర్మించుటకు చర్యలు తీసుకున్నది గత కొన్ని సంవత్సరాల నుండి కుక్కలు నిర్మాణాలకు ప్రభుత్వ అధికారులు పంచాయతీ పాలకులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో అధికమయ్యాయి కుక్కలు అధికం కావడంతో గ్రామాల్లో ప్రజలు అవస్థలకు కురికావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అందులో సంబంధిత అధికారులు స్పందించి కుక్కల నిర్మాణం చర్య చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## పోలీస్ కమిషనర్‌ను కల్సిన నూతన ఏ.సి.పిలు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ డివిజన్లల్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన నూతన ఏసిపిలు గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ర%ఝ%ను మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పాగుచ్చాలను అందజేసారు. పోలీస్ కమిషనర్ కమిషనర్‌ను కల్సిన వారిలో కాజీపేట, నర్సంపేట, జనగాం,వర్ధన్నపేట, మామూనూర్ ఏసిపిలు తిరుమల్, కిరణ్‌కుమార్,దామోదర్ రెడ్డి, నర్సయ్య,సతీష్ బాబు వున్నారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేస్తూ బాధితులకు సేవలందించాలని, నిరంతరం తన పరిధిలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది పనతీరుపై పర్యవేక్షణ వుందాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## బొడ్రాయి ప్రతిష్ట లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

రంగశాయిపేట బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్... ఈ కార్యక్రమం లో డివిజన్ కార్పొరేటర్ గుండు చందనపూర్ణచందర్, ఖిలా వరంగల్ పీఏసీఎస్ చైర్మన్ కేడల జనార్ధన్, మాజీ కార్పొరేటర్ కొంతం తారమోహన్, బొడ్రాయి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు రంగశాయిపేట బొడ్రాయి ప్రతిష్టపన విజయవంతం జరుగడానికి కృషి చేసిన రంగశాయిపేట యూత్ ఫోర్స్ టీం వారిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్..

## విద్యార్థి ఉద్యమాలకు దిక్సూచి వంగపల్లి - ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు విద్యార్థి ఉద్యమాలకు మాదిగ జాతి ఉద్యమానికి పితామహులైన వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఉద్యమ ప్రస్థానం ఓ సంచలనం అని చెప్పవచ్చు ఉస్మానియా యూనివర్సిటీ ముద్దుబిడ్డగా ఎన్నో త్యాగాలు చేసి తనకంటు స్థానం సంపాదించుకొని తెలంగాణ ఉద్యమం అదేవిదంగా మాదిగ విద్యార్థులకు ఉద్యమం ఎలా చేయాలో నేర్పుతూ ఉద్యమాన్ని గుండెలకు హత్తుకొని తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. అదేవిధంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తమ లక్ష్యం అంటూ ప్రభుత్వాలు జాప్యం చేస్తే చూస్తూ ఊరుకోనని నియంత పాలను పక్కనపెట్టి ఎమ్మార్పీఎస్ టీఎస్ ను స్థాపించి తెలంగాణ మాదిగ గుండెలలో దీపమై వెలిగాడు హక్కుల కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమేనని గతంలో అసెంబ్లీ ముట్టడీలు ధర్నాలు రాస్తారోకోలు సైకిల్ యాత్రలు పాదయాత్రలు జైళ్ళ జీవితాలు నిద్రలేని రాత్రులు ఎన్నో గడిపారు. డప్పు చెప్పు పింఛన్ల కోసం పారిశుద్ధ కార్మికుల కోసం ఎస్సీ వర్గీకరణ ఆత్మగౌరావాన్ని నిలబెట్టడం కోసం నిరంతరం కష్ట పడుతున్న శ్రీనన్నకు అండగా ఉందాం ఎం ఎస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్రం

## బీరప్ప బ్రహ్మోత్సవాలకు యాదిరెడ్డి విరాళం



**చేర్యాల,ఫిబ్రవరి 15 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలోని శ్రీ చౌడలమ్మా మరియు బీరప్ప కామరాతి ఆలయాలకు, గొల్ల కురుమ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల వేడుకలు జరిపేందుకుగాను, గురువారం ధూళిమిట్ట మండలంలోని జాలపల్లి గ్రామానికి చెందిన వడ్డే యాదిరెడ్డి ఇట్టి బీరప్ప బ్రహ్మోత్సవాలకు 50,000/– రూపాయలను విరాళంగా ప్రకటించడం జరిగింది.ఈ సందర్బంగా యాదవ కురుమ కులస్తులు యాది రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపినారు.ఈ కార్యక్రమం లో గొల్ల కురుమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెను విజయవంతం చేయాలి ...సిఐటియు

**వరంగల్ ,అక్షితబ్యూరో**

వరంగల్ ఏనుమాముల పరిశ్రమల క్లస్టర్లో చిన్న చిన్న పరిశ్రమల కార్మికులను ఫిబ్రవరి 16 న కార్మిక కర్షక దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలని అక్కెనపల్లి యాదగిరి ఆధ్వర్యం లో సిఐటియు దళాలుగా ఏర్పడి కరపత్రాల పంపిణీ చేస్తూ కార్మికులను కలిశారు.



## భారీగా ప్రజా పంపిణీ బియ్యం స్వాధీనం.

### ప్రజా ఆహార వ్యవస్థకు భంగం కలిగిస్తే యాక్ట్ తప్పదు.

### రాహుల్ హెగ్డే. ఎస్పీ సూర్యాపేట.

**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**



మంగళవారం.మధ్యానము సూర్యాపేట పట్టణ పోలీసు సిబ్బంది సూర్యపేట పట్టణములోని జనగామ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తూ ఉండగా, అదే సమయములో ఒక లారీనెంబర్ %ూూ–16–ీ%–6316 నెంబర్ గల లారిలో ప్రభుత్వరేషన్ బియ్యముతో వస్తుండగా, అట్టి లారీని ఆపి, పరిశీలించి చూడగా లారీ నందు సుమారు 20 టన్నుల ప్రభుత్వరేషన్ బియ్యము కలవు. అట్టి లారీడ్రైవరు మరియు క్లీనర్ లను విచారించగా, అట్టి లారీ కోదాడ పట్టణానికి చెందిన షేక్ మీరాఅలీది అని, షేక్ మీరాఅలీ చుట్టుప్రక్కల గ్రామాలలో నుండి ప్రజలను మోసాగిస్తూ, తక్కువ దరకు బియ్యమును తీసుకొని, హైదరాబాద్ కు తరలిస్తున్నట్లుగా, అలాగే షేక్ మీరాఅలీ చెప్పినట్లుగా తన లారిలో 20 టన్నుల ప్రభుత్వరేషన్ బియ్యమను కూసుమంచి గ్రామము నుండి హైదరాబాద్ కు తీసుకెళ్తున్నారని చేపడం జరిగినది. పట్టణ యస్.ఐ. ప్రవీణ్ కుమార్ మరియు సిబ్బంది ఖమ్మం జిల్లా కూసుమంచి గ్రామానికి వెళ్ళి అక్కడ తనిఖీ చేయగా, అక్కడ షేక్ మీరాఅలీకి చెందిన 03 అశోక్ లేలాండ్ వాహనాలలో సుమారు 10 టన్నుల ప్రభుత్వరేషన్ బియ్యము ఉండగా, అట్టివాటిని పట్టుబడిచేసి పోలీసు స్టేషన్ కు తీసుకరనైనది. దీనిపై పట్టణ పోలీసు స్టేషన్ నందు నిత్యావసరాల వస్తువుల దుర్వినియోగ చట్టం మరియు చీటింగ్ చట్టం క్రింద కేసు నమోదు చేసి 4 గురు నిందితులను అరెస్ట్ చేయడం జరిగినదని ఎస్పి వివరించారు. ఎస్పీ మాట్లాడుతూ దీనిపై దర్యాప్తు చేస్తున్నామని, మరో నిందితున్ని పట్టుకుంటాం, క్షేత్ర స్థాయిలో విచారణ చేసి ప్రభుత్వ బియ్యం పక్కదారి పట్టించే వారి అందరిపై చర్యలు తీసుకుంటాం అన్నారు. ఎలాంటి వారు ఉన్న చట్టప్రకారం చర్యలు తప్పవని ఎస్పి హెచ్చరించారు.

**ప్రజా సంక్షేమం దృష్ట్యా .. బియ్యం లబ్ధిదారులకు చేరాలి.**

ప్రభుత్వం ఒక మంచి లక్ష్యం, ఉద్దేశ్యంతో పేద ప్రజల సంక్షేమం కోసం %ాణూ% బియ్యం ను అందిస్తుంది. ఇవి లబ్ధిదారులకు చేరాలి, వీటి పంపిణీలో అక్రమాలకు పాల్పడవద్దు. అక్రమ మార్గంలో అమ్మకాలకు పాల్పడవద్దు. రీసైక్లింగ్ చేయొద్దు. అక్రమ రవాణాను క్షేత్ర స్థాయిలో అరికట్టడానికి సంభందిత అధికారులతో సమన్వయంతో నిరంతరం కృషి చేస్తాం. మిల్లర్లపై, అంతరాష్ట్ర ట్రాన్స్పోర్ట్ పై పోలీస్ నిఘా ఉన్నది. ప్రభుత్వ లక్ష్యం నెరవేరడానికి ప్రభుత్వ పంపిణీ రేషన్ డీలర్లు, మిల్లర్లు బాధ్యతగా పని చేయాలి. అక్రమాలకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తప్పవు. ఇలాంటి నేరాలు అలవాటుగా చేసే వారిపై చట్టం నమోదు చేస్తాము అని ఎస్పీ హెచ్చరించారు.

## సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ...బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

గురువారం రోజు సేవాలాల్ జయంతి సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ ,నేతాజీ నగర్ లో ఘనంగా నిర్వహించిన జయంతి ఉత్సవాల్లో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులర్పించిన బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల కోసం పోరాడిన ధీరుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు , గిరిజనులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదుగుదలకు, అభున్నతి కోసం కృషి చేస్తున్నది ,కృషి చేసేది భారతీయ జనతా పార్టీ మాత్రమేనని ధీమా వ్యక్తం చేశారు, ఒక గిరిజన మహిళను



రాష్ట్రపతిని చేసిన ఘనత బీజేపీకే దక్కుతుందన్నారు, ఈ కార్యక్రమంలో రవి నాయక్ , రాయుడు, దశరథ్ నాయక్ ,గణేష్ నాయక్ ,రాజు నాయక్ ,ప్రమోద్ నాయక్ ,సురేష్ నాయక్ ,విఠల్ నాయక్ ,శంకర్ నాయక్, శంకర్ ,అనిల్ నాయక్ , బాలరాజు ,స్థానిక కాలనీ వాసులు, ప్రజలు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# ప్రజాస్వామిక ఆకాంక్ష

పాకిస్తాన్ ఎన్నికల ఫలితాలు ఆ దేశ ప్రజల ప్రజాస్వామిక ఆకాంక్షలకు అద్దం పడుతున్నాయి. జైలులో ఉన్న ఆ దేశ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఎన్నికల ఫలితాల తరువాత అత్యంత ప్రజాదరణ ఉన్న నేతగా ఆవిర్భవించారు. ఆయనను, ఆయన పార్టీని ఎన్నికల బరిలోకి దిగకుండా చూడటానికి సైన్యం చేయని కుట్ర లేదు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడానికి చాలా ముందే 2023 మే నెల నుండే ఆయన జైలులో ఉన్నారు. రకరకాల కేసుల్లో ఆయనకు జైలు శిక్ష పడింది. ఇప్పటికీ ఆయన మీద కేసులు పెడుతూనే ఉన్నారు. ఆయన పార్టీ పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పిటిఐ) పేరునుగానీ, గుర్తు బ్యాటును గాని వినియోగించడానికి లేదంటూ నిషేధం విధించారు. సైన్యం తీసుకునే చర్యల భయంతో



ఇమ్రాన్ పార్టీలోని ముఖ్యమైన నాయకుల్లో పలువురు పరారీలో ఉన్నారు. మరికొందరు జైలులో ఉన్నారు. మరోవైపు ఒకప్పుడు సైన్యానికి శత్రువుగా ఉన్న పాకిస్తాన్ ముస్లింలీగ్-ఎన్ (పిఎంఎల్-ఎన్) నేత నవాజ్ షరీఫ్ ఇప్పుడు అదే సైన్యం మద్దతుతో ఎన్నికల బరిలోకి దిగారు. ఇటువంటి పరిస్థితుల్లో ఎన్నికల బరిలోకి దిగడమంటేనే కత్తి మీద సాము చేయడం! ఆ పనిని జైలు నుండే ఇమ్రాన్ చేస్తే, అక్కడి ప్రజానీకం స్పందించిన తీరు అపూర్వం! ఈ నెల ఎనిమిదిన జరిగిన ఎన్నికల్లో పాకిస్తాన్ లోని మొత్తం 12 కోట్ల మంది ఓటర్లలో సగానికిపైగా ఓటుహక్కు వినియోగించుకున్నారు. మొత్తం 265 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో స్వతంత్రులు 101 స్థానాల్లో గెలుపొందారు. వీరిలో 93 మంది ఇమ్రాన్‌ఖాన్ పార్టీ పిటిఐ బలపరచిన వారే! పార్టీ పేరును, గుర్తును ఉపయోగించడానికి వీలులేకపోవడంతో వీరంతా స్వతంత్ర అభ్యర్థులుగా, వేరువేరు గుర్తులతో పోటీ చేశారు. అదే, ఇతర పార్టీల మాదిరి సమాన అవకాశాలు ఇమ్రాన్‌ఖాన్ పార్టీకి కూడా దక్కి ఉంటే ఏం జరిగిఉంటుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. సైన్యం మద్దతుతో ఎన్నికల బరిలోకి దిగిన పిఎంఎల్-ఎన్‌కు 75 స్థానాలు, పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి) 54, కరాచీకి చెందిన ముత్తాహిదా క్వామి మూవ్‌మెంట్-పాకిస్తాన్‌కు 17 స్థానాలు దక్కాయి.

పాకిస్తాన్ ప్రజలు ఇచ్చిన తీర్పు ఏమిటో, వారి ఆకాంక్ష ఏమిటో స్పష్టంగానే తెలుస్తూనే ఉన్నా దానిని వమ్ము చేసే ప్రయత్నాలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. రెండు, మూడు స్థానాల్లో నిలిచిన నవాజ్ షరీఫ్, భుట్టోల పార్టీలు పరస్పరం సహకరించుకునేలా సైన్యం ఒత్తిడి తెస్తోందన్న వార్తలు వస్తున్నాయి. తాను ప్రధానమంత్రి రేసు నుండి తప్పుకుంటున్నానంటూ పిపిపి నేత బేనజీర్ భుట్టో కుమారుడు బిలావల్ ప్రకటించారు. తాను కొత్త ప్రభుత్వంలో చేరనని, వెలుపలి నుండి బలపరుస్తానని ఆయన చెప్పారు. ఈ ప్రకటన వెలువడిన తరువాత తన సోదరుడు 72 ఏళ్ళ షెహబాజ్‌ను నూతన ప్రధాని పదవికి నవాజ్ షరీఫ్ నామినేట్ చేశారు. దీంతో షెహబాజ్ షరీఫ్ పాకిస్తాన్ నూతన ప్రధానిగా బాధ్యతలు స్వీకరించడం దాదాపు ఖాయమనే అంటున్నారు. అనూహ్యంగా తీసుకున్న ఈ నిర్ణయానికి కారణలేమిటో తెలియాల్సి ఉంది. మరోవైపు ఇండిపెండెంట్ అభ్యర్థులందరినీ ఒక కూటమిగా చేసి, ఇతర పార్టీలతో పొత్తుపెట్టుకుని ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఇమ్రాన్‌ఖాన్ ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. అయితే, సైన్యం కనుసన్నల్లోనే అంతా జరగాల్సి ఉండటంతో ఆ ప్రయత్నాలు ఫలించడం సందేహమే!ఇమ్రాన్‌ఖాన్‌కు వ్యతిరేకంగా సైన్యం తీసుకున్న చర్యల వెనుక అమెరికా హస్తం ఉందని చెబుతారు. ఉక్రెయిన్ యుద్ధం విషయంలో అమెరికాతో పాటు రష్యా, చైనాలతో కూడా సామరస్యంగా వ్యవహరిస్తామంటూ తీసుకున్న వైఖరి దీనికి కారణం. ఇస్లామాబాద్‌లో కుర్చీలో ఎవరున్నా తమ చెప్పు చేతల్లో ఉండాలని అమెరికా భావిస్తుందన్నది బహిరంగ రహస్యమే! ఈ నేపథ్యంలో ఎన్నికల ఫలితాలు ప్రజాభీష్టాన్ని స్పష్టం చేశాయి. మిలిటరీ పెద్దలు ఈ విషయం అర్ధం చేసుకోవాలి. దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలి. ప్రజల ప్రజాస్వామిక ఆకాంక్షలకు పట్టం కట్టేలా ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించాలి. అంతర్జాతీయ సమాజం కూడా ఈ దిశలో ఒత్తిడి తీసుకురావాలి.

# మైలాన్ డ్రగ్ లైసెన్సు రద్దు

## తెలంగాణ డీసీఏ చర్యలు

## దారిమళ్లుతున్న 'అల్ప్రాజోలం'

హైదరాబాద్, :

హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న మైలాన్ లాబొరెటరీస్ సైకోట్రోపిక్ డ్రగ్ 'అల్ప్రాజోలం' తయారీ లైసెన్సు రద్దయ్యింది. రాష్ట్రంలోని తయారీ యూనిట్ నుంచి ఈ ఔషధాన్ని చట్టవిరుద్ధంగా మళ్లిస్తున్నారని కనుగొనడంతో ఈ చర్య తీసుకున్నట్టు తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ) బుధవారం ప్రకటించింది. మానసిక రుగ్మతలకు, భయాందోళనల్ని తగ్గించడానికి ఉపయోగించే 'అల్ప్రాజోలం'ను వినోద ఉత్ప్రేరకంగా కూడా వాడుతుంటారు. మైలాన్ ఆవరణ నుంచి దీనిని అనధికారికంగా తరలిస్తున్నట్టు ఎక్సయిజు యంత్రాంగం ద్వారా తమ నోటీసులోకి వచ్చిందని డీసీఏ డైరెక్టర్ జనరల్ వీబీ కమలాసన్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డి జిల్లాలోని




మైలాన్ యూనిట్ నుంచి 21.250 కిలోల 'అల్ప్రాజోలం' కెమిస్టులు, ప్రొడక్షన్ అధికారులుగా పనిచేసే కొంతమంది ఉద్యోగుల ద్వారా చట్టవిరుద్ధంగా తరలించినట్టు ఎక్సయిజు అధికారులు గుర్తించారన్నారు. మైలాన్ లాబ్ యూనిట్-7 'కన్జ్యూమబుల్ రూమ్'లో ప్రొహిబిషన్, ఎక్సయిజు అధికారులు గత ఏడాది 4.850 కిలోగ్రాముల స్వాధీనం చేసుకున్నట్టు డీసీఏ వివరించింది. ఈ అంశమై మైలాన్‌కు డీసీఏ తెలంగాణ షోకాజ్ నోటీసులు చేయగా, తగిన వివరణను కంపెనీ ఇవ్వలేకపోయిందని పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాల రీత్యా ఈ ఔషధం తయారీ లైసెన్సును రద్దుచేస్తున్నామని, ఇది తక్షణం అమలులోకి వస్తుందని డీసీఏ తెలంగాణ వివరించింది.

# రూ.4.14 లక్షల కోట్లు పెరిగిన ఇన్వెస్టర్ల సంపద.. ఇవీ డిటైల్స్..!



అంతర్జాతీయ ప్రతికూల పరిస్థితుల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు ప్రారంభ నష్టాల నుంచి రికవరీతో ముగిశాయి. బ్యాంకింగ్, ఫైనాన్సియల్, ఆటో స్టాక్స్ మద్దతుతో బుధవారం వరుసగా రెండోరోజు స్టాక్స్ లాభాలతో స్థిర పడ్డాయి. బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 278 పాయింట్ల లబ్ధితో 71,833 పాయింట్ల వద్ద.. ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ 97 పాయింట్లు పుంజుకుని 21,840 పాయింట్ల వద్ద స్థిర పడ్డాయి.దీంతో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4.14 లక్షల కోట్లు పెరిగి రూ.384.89 లక్షల కోట్లకు చేరుకున్నాయి. బీఎస్ఈ స్టాక్స్‌లో 2425 స్టాక్స్ లబ్ధి పొందితే, 1425 స్క్రిప్టులు నష్టపోయాయి. మరో 88 స్టాక్స్ యధాతథంగా ముగిశాయి. ఇక ఆర్బీఐ ఆంక్షల నేపథ్యంలో పేటీఎం బుధవారం 10శాతం నష్టంతో లోయర్ సర్క్యూట్ ను తాకింది. గత నెల 31 నుంచి పది సెషన్లలో పేటీఎం రూ.26 వేల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కోల్పోయింది.బీఎస్ఈలో ఎస్బీఐ, టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంక్, మారుతి సుజుకి, ఎన్టీపీసీ 2-4 శాతం లాభ పడితే, టెక్ మహీంద్రా, సన్ ఫార్మా, టీసీఎస్, ఇన్ఫోసిస్, 1-3 శాతం మధ్య నష్టపోయాయి. టెక్ మహీంద్రా, టీసీఎస్, ఇన్ఫోసిస్ 2.8 శాతంతో బీఎస్ఈలో భారీగా నష్టపోయాయి. ఎన్ఎస్ఈ నిఫ్టీలో పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 3.2 శాతం పుంజుకున్నది. ఇండియన్ బ్యాంక్, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ ఐదు శాతానికి పైగా, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎస్బీఐ, యూకో బ్యాంక్ నాలుగు శాతానికి పైగా లాభ పడ్డాయి.

# 28న వివో వీ30 ప్రో ఫోన్ ఆవిష్కరణ.. ఇవీ స్పెషిఫికేషన్స్..!

ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ వివో తన వివో వీ30 ప్రో ఫోన్‌ను ఈ నెలాఖరులో గ్లోబల్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. భారత్ లో ఎప్పుడు ఆవిష్కరిస్తారన్న సంగతి వెల్లడించలేదు. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 3డీ కర్వ్‌డ్ డిస్‌ప్లేతో వస్తున్నది. జీస్ లెన్స్‌తోపాటు ట్రిపుల్ కెమెరా సెటప్‌తో అందుబాటులో ఉంటుంది. 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ కలిగి ఉంటుంది. గ్రీన్ సీ, నైట్ స్కై బ్లాక్, పెరల్ వైట్ కలర్స్‌లో ఆవిష్కరిస్తారు. జీస్ లెన్స్‌తోపాటు 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, ఔరా లైట్ కెమెరా మాడ్యూల్, ఫోటోలు క్లిక్‌మనిపిస్తున్నప్పుడు కలర్ టెంపరేచర్ అడ్జస్టబుల్ చేసుకోవచ్చు.వివో వీ30 ప్రో ఫోన్ 50-మెగా పిక్సెల్ ట్రిపుల్ కెమెరా సెటప్ కలిగి ఉంటుంది. సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 50-మెగా పిక్సెల్ కెమెరా ఉంటుంది. మీడియాటెక్ డైమెన్సిటీ 9200 ం ప్రాసెసర్‌తో వస్తుంది. ఆండ్రాయిడ్ 14 ఔటాఫ్ బాక్స్ వర్షన్‌పై ఫోన్ పని చేస్తుంది.




# వన్నె తగ్గిన బంగారం

## రోజుకింత దిగొస్తున్న పుత్తడి ధరలు

## హైదరాబాద్‌లో ఒక్కరోజే 10 గ్రాములు రూ.660 డౌన్

## రూ.62,180 వద్ద 24 క్యారెట్ గోల్డ్ రేటు

## గత వారం రోజుల్లో రూ.1,050 పతనం

న్యూఢిల్లీ,

బంగారం ధరలు క్రమేణా తగ్గుముఖం పడుతున్నాయి. గత వారం రోజులుగా దిగొస్తున్న రేట్లు.. బుధవారం భారీగా క్షీణించాయి. దీంతో హైదరాబాద్‌లో తులం ధర రూ.63 వేల దిగువకు చేరిం ది. ఈ ఒక్కరోజే 24 క్యారెట్ పసిడి విలువ 10 గ్రాములు రూ.660 క్షీణించి రూ.62, 180 వద్ద నిలిచింది. 22 క్యారెట్ పుత్తడి రేటు కూడా 600 పడిపోయి రూ.57,000లుగా నమోదైంది. ఈ క్రమంలోనే గడిచిన వారం రోజుల్లో 22 క్యారెట్ గోల్డ్ ధర రూ.1,000, 24 క్యారెట్ రూ.1,050 కోల్పోయినైట్టెంది. ఢిల్లీలోనూ ఇదే వరుస కొనసాగుతున్నది. బుధవారం స్పాట్ మార్కెట్‌లో రూ.750 క్షీణించి 24 క్యారెట్ పుత్తడి ధర రూ.62,350కి పరిమితమైంది.

## గ్లోబల్ మార్కెట్ ఎఫెక్ట్

దేశీయ మార్కెట్‌లో క్షీణించిన డిమాండ్‌కుతోడు అంతర్జాతీయ విపణిలో నెలకొన్న ప్రతికూల పరిస్థితులు.. బంగారాన్ని వెలవెలబోయేలా చేస్తున్నాయి. అంచనాలను మించి అమెరికా ద్రవ్యోల్బణం పెరగడం.. పుత్తడి ధరలకు సెగ పెడుతున్నదని ట్రేడింగ్ నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. వినియోగదారుల ధరల సూచీ ఆధారిత



ద్రవ్యోల్బణం జనవరిలో 3.1 శాతంగా ఉన్నది. నిజానికి 2.9 శాతానికి దిగొస్తుందని ఊహించారు. కానీ ఆశించిన స్థాయిలో తగ్గకపోవడంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లో వడ్డీరేట్లకు కోత పెడుతుందనుకున్న ఫెడరల్ రిజర్వ్.. మరికొంతకాలం కీలక వడ్డీరేట్లను అధిక స్థాయిలోనే ఉంచవచ్చున్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఈ పరిణామం గోల్డ్ నుంచి మదుపరుల పెట్టుబడులను దూరం చేస్తున్నది. మరోవైపు కోమెక్స్ స్పాట్ మార్కెట్‌లో ఔన్సు బంగారం విలువ 2వేల డాలర్ల దిగువకు పడిపోయింది. 1,995 డాలర్లు పలికింది. గత ముగింపు కన్నా ఇది 26 డాలర్లు తక్కువ. ఈ స్థాయికి పతనమవడం డిసెంబర్ నుంచి ఇదే తొలిసారి.

## వెండి ధరలు కూడా..

వెండి ధరలూ పతనం దిశగానే నడుస్తున్నాయి. బుధవారం హైదరాబాద్‌లో కిలో ధర రూ.1,500 క్షీణించి రూ.75,500 వద్ద స్థిరపడింది. ఢిల్లీలోనూ రూ. 1,400 దిగి రూ.74,000లుగా నమోదైం ది. గ్లోబల్ మార్కెట్‌లో ఔన్సు 22.82 డాలర్లుగా ఉన్నది. ఇండస్ట్రీ వర్గాల నుంచి డిమాండ్ లేకపోవడం కూడా మార్కెట్‌లో ధరల క్షీణతకు ఓ కారణమేనన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

## డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ఆదేశాల మేరకు... ! బచ్చన్నపేట కాంగ్రెస్ పట్టణ ( గ్రామ) కమిటీ ఎన్నిక ...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంగడి బజార్ పెద్దమ్మ గుడి ఆవరణలో, బచ్చన్నపేట కాంగ్రెస్ నూతన పట్టణ (గ్రామ) కమిటీ ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా, బచ్చన్నపేట పట్టణ అధ్యక్షులుగా కోడూరు మహాత్మ చారి. ఉపాధ్యక్షులుగా గంధమల్ల కృష్ణయ్య, కవ్వం రాజిరెడ్డి, లక్కర్స్ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా కర్రె నరేష్,



కోశాధికారిగా మినలాపురం సిద్దులు. ఎన్నికయ్యారు. మహిళ కమిటీ, నీల కృష్ణవేణి. ఎన్నికయ్యారు. సమన్వయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ ( గ్రామ) శాఖ అధ్యక్షుడు మాట్లాడుతూ మాట్లాడుతూ గ్రామంలోని కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను కలుపుకుపోతూ అనునిత్యం కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తా అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల సమన్వయ కమిటీ సభ్యులు అల్వాల ఎల్లయ్య, నల్లగోని బాలకిషన్ గౌడ్, జంగిటి విద్యానాథ్, జిల్లెల్ల దయాకర్ రెడ్డి, నూకల బాల్ రెడ్డి, బొమ్మెర్ల వేణు వందన, ఈదులకంటి వెంకట్ రెడ్డి, బండ కింది హరిబాబు గౌడ్, రామిని మదన్మోహన్ , గాలి క్రిష్ణ, నాయకులు గోలి బుచ్చిరాజు, దాచిపల్లి రాజయ్య , తమ్మడి మహేందర్ , దేవరకొండ రమేష్, బుర్ర బాలమణి, సంపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ లక్ష్యాన్ని అధిగమించాలి





**నల్గొండ, అక్షిత ప్రతినిధి**

రైస్ మిల్లర్లు ప్రభుత్వ ఆదేశాల మేరకు 2022-23 యాసంగి కష్టం మిల్లింగ్ రైస్ (సి ఎం ఆర్) లక్ష్యాన్ని ఈ నెల 29 నాటికి నూటికి నూరు శాతం పూర్తి చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆదేశించారు. గురువారం ఆయన తన ఛాంబర్ లో సీఎంఆర్ పై పౌరసరఫరాల అధికారులు, ఎఫ్ సిఐ అధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఎంఆర్ పూర్తి చేయడానికి ఈనెల 29 చివరి తేదీ గా నిర్ణయించడం జరిగిందని, అందువల్ల రైస్ మిల్లర్లు రైస్ మిల్లు వారిగా కేటాయించిన సీఎంఆర్ లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని కోరారు.అలాగే రైస్ మిల్లర్లకు కేటాయించిన బాయిల్డ్ రైస్ లక్ష్యాన్ని సైతం పూర్తిచేయాలని చెప్పారు. ఈ సమావేశానికి జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, ఎఫ్ సిఐ క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ శ్రీనివాస్ , ఎస్ డబ్ల్యూ సి మేనేజర్ నరసింహ,రైస్ మిల్లర్ల అసోసియేషన్ నల్గొండ అధ్యక్షులు నారాయణ, మిర్యాలగూడ అధ్యక్షులు శ్రీనివాస్, ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ఎంపీడీవో శశి ప్రభ కు సన్మానం

**అందోలు, అక్షిత ప్రతినిధి:**

అందోలు నియోజకవర్గం వట్ పల్లి నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన శశి ప్రభకు గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆమెకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ జోషి, మాజీ జెడ్పిటిసి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ సంగారెడ్డి, నారాయణ గౌడ్,నాయకులు వెంకట్ పాటిల్,పెద్దన్న, దిగంబర్ రావు, కచూర్ రావు, సుధాకర్, శేఖర్తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్

### సంత్ సేవాలాల్ జయంతిలో ఎమ్మెల్యే తనయుడు, కాంగ్రెస్ నాయకులు







**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గిరిజనుల ఆరాధ్యదైవం సద్గురు శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా నిర్వహించిన మహా భోగ్ బండార్ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తనయుడు యువ నాయకులు బత్తుల ఈశ్వర గణేష్ కుమార్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డి.స్కై ల్యాబ్ నాయక్, బ్రదర్స్ ప్రత్యేక పూజలు చేశారు. తోలుత పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి మాజీ ఎమ్మెల్యే డి. రాగ్యానాయక్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిలర్ ఎల్. రవినాయక్, డి.



సిద్ధూనాయక్, నాగునాయక్, సైదానాయక్ లు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు



**అక్షిత న్యూస్ రాయపర్తి**

మండలంలోని వివిధ తండాలలోశ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా తండాలలో గిరిజనులు సేవాలాల్ మహారాజ్ కు పూజలు నిర్వహించి భక్తి భవాన్ని చాటారు. మండలంలోని జేతురాం తండా, సూర్య తండా, పెద్ద తండా, బాలాజీ తండా బిల్ నాయక్ తండాలలో గిరిజనులు సేవాలాల్ జయంతి వేడుకలను నిర్వహించారు.

## నేలకొండపల్లిలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు




**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతిని నేలకొండపల్లి మండల కేంద్రంలోని ఎంఆర్సీ కార్యాలయం వద్ద బంజారా ఉద్యోగస్తులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉద్యోగులకు ప్రత్యేక సెలవు ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంత్ సేవాలాల్ మహారాజ్ సుమారు 250 సంవత్సరాలు క్రితమే మూఢనమ్మకాల గురించి సమాజానికి తెలియచేశారని వారు గిరిజన సమాజాన్ని అభివృద్ధి చేసి ఆరాధ్య దైవం గా ఉన్నారని తెలిపారు.బంజారాలు అందరు సంఘటితంగా ఉండాలని చాలా కృషి చేశారని ఆయన సేవలను కోనియాడారు.ఈ జయంతి వేడుకలలో టిపిటిఎఫ్ జిల్లా నాయకులు టి వెంగలరావు నాగేశ్వరావు రామారావు చీనా టి.గోవిందరావు రవిరాజ్ శ్రీను సునీత నవీన్ హరి క్రాంతి వివిధ శాఖల ఉద్యోగస్థులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి తాహశీల్దార్ గా గౌరీ శంకర్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



నేలకొండపల్లి మండల తాహశీల్దార్ గా తెరాల గౌరీ శంకర్ భాధ్యతలు స్వీకరించారు.పార్లమెంట్ ఎన్నికల సంధర్బంగా జరిగిన బదీలల్లో హనుమకొండ నుండి నేలకొండపల్లి బదీలీ కాగా భాధ్యతలు స్వీకరించారు.ఈ సంధర్బంగా డిప్యూటీ తాహశీల్దార్ సయ్యద్ ఇమ్రాన్ గిర్దావర్లు మధుసూధన్ మాధవి కార్యలయ సిబ్బంది నూతన తాహశీల్దార్ కు శుభాకాంక్షలు తెలిపారు.మండలంలోని పలువురు రాజకీయ నాయకులు తాహశీల్దార్ ను మర్యాధ పూర్వకంగా కలిశారు.

## నూతన తాసిల్దారుగా పద్మ




**అక్షిత న్యూస్ మాడుగుల పల్లి:**

మండల నూతన తాసిల్దారుగా పి పద్మ పదవి బాధ్యతలు స్వీకరించారు గతంలో పనిచేసిన తాసిల్దార్ షేక్ జమీరుద్దీన్ బదిలీపై నకిరేకల్ వెళ్లారు అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ మండలంలో ఉన్న ధరణి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తానని తెలిపారు .

## నేలకొండపల్లి ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపిన గుండా బ్రహ్మం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లి ఎస్సై గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన తోట నాగరాజు ని నేలకొండపల్లి రియల్ ఎస్టేట్ సంఘం టౌన్ అధ్యక్షుడు గుండా బ్రహ్మం సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జోగుపర్తి శ్రీనివాసరావు అనంత్ శేషగిరి చిట్టి శెట్టి వెంకటేష్ కొండబాల రాంబాబు ఎస్ కే షెంషీర్ ఆత్మకూరి గోవిందు తదితురులు ఉన్నారు.

## మిర్యాలగూడ ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన శేషగిరిశర్మ





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండల ఎంపీడీఓగా యం.శేషగిరిశర్మ గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఎంపిడిఓగా ఉన్న గార్లపాటి జ్యోతిలక్ష్మి సంగారెడ్డి జిల్లాకు బదిలీ కాగా ఆమె స్థానంలో వచ్చారు. ఇంచార్జి ఎంపిడిఓ అయిన కార్యాలయం సూపరింటెండెంట్ పి. కరుణాకర్ రావు ఆయనకు ఛార్జ్ అప్పగించారు. ఆయన ఇప్పటివరకు వికారాబాద్ జిల్లా పరిగి మండలంలోఎంపిడిఓ బాధ్యతలు నిర్వహించి బదిలీపై మిర్యాలగూడ మండలానికి వచ్చారు.

## పాడితోనే ప్రత్యామ్నాయ ఉపాధి

### విజయ డైరీ జోగిపేట బిఎంసీయూ ఇంచార్జీ నిఖిత

**అందోలు, అక్షిత ప్రతినిధి:**

రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ ద్వారా విజయ డైరీ జోగిపేట బిఎంసీయూ ఇంచార్జీ నిఖిత అన్నారు. విజయ డైరీ కి పాలు పోసే రైతులకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలలో భాగంగా పాడి రైతుకు విజయ పెళ్లి కానుక కింద రూ.5వేల చెక్కును గురువారం పెళ్లిలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు విజయ డెయిరీకి పాలు విక్రయించి లాభాలు గడించాలన్నారు.పాలకు మంచి డిమాండ్ ఉన్న నేపథ్యంలో రైతులు పాడి పశువులను పెంచాలని కోరారు.వ్యవసాయంలో నష్టాలొచ్చినా పాడిలో ఆదాయం పొందవచ్చు అన్నారు . పాడిపశువుల పెంపకం రైతులకు లాభసాటిగా ఉంటుందన్నారు.ప్రస్తుతం మార్కెట్‌లో పాలకు మంచి డిమాండ్ ఉన్న నేపథ్యంలో పాడిపశువుల పోషణ రైతులకు ఎంతోమేలు చేస్తుందన్నారు.పాలపరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం రైతులను



అన్నివిధాలా ప్రోత్సహిస్తున్నదన్నారు.విజయ డెయిరీకి పాలుపోసే రైతులకు డబ్బులను బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని,అలాగే సబ్సిడీపై గడ్డి విత్తనాలు, దాణ, మినరల్ మిక్షర్, క్యాల్షియం అందిస్తున్నామన్నారు. విజయ డెయిరీకి పాలుపోసే రైతులకు సమాచారం అందించడానికి ప్రత్యేక యాప్‌ను ఏర్పాటు చేశామని అన్నారు. కార్యక్రమంలో డైరీ సిబ్బంది ప్రభాకర్, శ్రీనుతో పాటు పాడి రైతులు పాషా,పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## జన్వాడ మెథడిస్ట్ చర్చి పై ఆర్ఎస్ఎస్, బీజేపీ మూకాల దాడిని ఖండిస్తున్నాం...

**– తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం (టిఎస్ఏవైఎస్) యాదాద్రి జోన్ కోఆర్డినేటర్ జేరిపోతుల ఉపేందర్....**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



మేడ్చల్ రంగారెడ్డి జిల్లా శంకరపల్లి మండలం జన్వాడ గ్రామంలోని మెథడిస్టు చర్చ్ ఆవరణలో క్రిస్టియన్ మైనార్టీల పైన ఆర్ఎస్ఎస్, బీజేపీ మూకలు, మత చాందస వాదులు హిందూ మతం పేరుతో మైనార్టీలపై దాడులకు దిగుతున్నారని ఈ దుశ్చర్యలను తెలంగాణా రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం (టిఎస్ఏవైఎస్) ఖండిస్తుందని తెలంగాణా రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం యాదాద్రి జోన్ కో ఆర్డినేటర్ జేరిపోతుల ఉపేందర్ అన్నారు. గురువారం జనగామలో జేరిపోతుల ఉపేందర్ విలేకర్లతో మాట్లాడుతూ ప్రపంచములేనే అతి పెద్ద ప్రజాస్వామ్య భారతదేశం విభిన్న జాతులు, మతాల కలయికతో కూడుకున్న దేశం అన్నారు. ఈ దేశంలో అన్ని మతాలు వర్గాలకు తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా ప్రకటించేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల్లో భాగంగా తమ మత సామరస్యాన్ని ప్రకటించే స్వేచ్ఛ ఉంది కానీ తెలంగాణ రాష్ట్రంలో హిందూయిజం పేరుతో మత కల్లోలాలను సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్న ఆర్ఎస్ఎస్, బీజేపీ మూకాలు హిందూ మతోన్మాదుల చర్యలను ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాల్సిందిగా తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం పిలుపునిస్తుందన్నారు. గత మూడు రోజుల క్రితం జరిగిన జన్వాడ సంఘటన విషయంలో వెంటనే మొదటగా స్పందించిన రాజకీయ నాయకుడు బిఎస్పీ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడు, దళితుడు, ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ సంఘటనకు బాధ్యులను గుర్తించి వెంటనే అరెస్టు చేసి శిక్షించవలసిందిగా క్రిస్టియన్ మైనార్టీలకు ప్రభుత్వం భరోసా కల్పించి మత చాందస వాదుల పై వెంటనే చట్టం పరమైన చర్యలు తీసుకోవా ల్సిందిగా అంబేద్కర్ యువజన సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు.





## వికాస్ రాజ్ ప్రశంసలందుకున్న ప్రసాద్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రతిష్టాత్మకంగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చక్కటి ప్రతిభ కనబరిచిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయంలో పనిచేస్తున్న ఈవిఎం కన్సల్టెంట్ ఎ. ప్రసాద్ తెలంగాణ చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ వికాస్ రాజ్ ప్రశసంలందుకున్నారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు తమ విద్యుక్త ధర్మాన్ని చక్కగా నిర్వర్తించిన ప్రసాద్ కు రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు అందించి, ప్రశంస పత్రాలను అందించారు. మరిన్ని సేవలందించిమరిన్ని ఉత్తమ అవార్డులు అందుకోవాలని పలువురు ఆకాంక్షించారు. అదేవిధంగా శ్రీనాథ్ కు కూడా ఉత్తమ అవార్డు లభించింది.

## 20 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత.. టాటా వాహనం సీజ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



నల్గొండ జిల్లా సరిహద్దు ఆంధ్ర బార్డర్ చెక్ పోస్ట్ వద్ద బుధవారం అర్ధరాత్రి తనిఖీ లో భాగంగా దామరచర్ల మండలం వాడపల్లి ఎస్సై ఈ. రవి ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. మిర్యాలగూడ నుండి దామరచర్ల మండల కేంద్రం వైపు నుంచి టాటా యోధా వాహనం ఆంధ్రకు సుమారు 20 క్వింటాల పిడిఎస్ బియ్యంను తరలిస్తుండగా వాడపల్లి పోలీస్ వెంబడించి బార్డర్ చెక్ పోస్ట్ వద్ద పట్టుకున్నారు. ఈ సమయంలో వాహన డ్రైవర్ తన వాహనాన్ని వదిలి పరారైనాడు. ఈ మెయిల్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### తాళం వేసిన ఇంట్లో పట్టపగలు రూ48 వేలు చోరి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో తాళం వేసిన ఇంట్లోపట్టపగలు మధ్యాహ్నం ఒకటిన్నరకు దొంగలు పడి సుమారు 48,000 రూపాయలు చోరి చేశారు. బీరువా తాళాలు ధ్వంసం చేసి అందులో నుండి డబ్బులు దొంగలించుకుపోయారు. శివాని లక్ష్మి ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# సృజన.. నా మూలధనం!

ఇంటీరియర్ డెకొరేషన్ విలాస వంతంగానే ఉండాలని కోరుకునే వారి సంఖ్య పెరుగుతున్నది. దుస్తులు, కార్లు,కాస్మెటిక్స్‌లాగే వీటిలోనూ 'ఇంపోర్టెడ్' ముద్ర కోసం ఆరాటపడుతున్నారు. అలాంటి వారికోసం లగ్జరీ ఇంటీరియర్ వస్తువుల్ని అందించేందుకు 'మైసన్ సియా' పేరిట ఒక బ్రాండ్‌ను సృష్టించారు ముంబయికి చెందిన వ్రతిక అగర్వాల్. ఈ మధ్యే దాన్ని హైదరాబాద్‌కూ విస్తరించారు. ఫ్యాషన్ డిజైనర్‌గా పద్నాలుగేండ్లు పనిచేసిన తాను ఇంటీరియర్ డిజైనింగ్ వైపు ఎలా అడుగులు వేసిందీ 'జిందగీ'తో పంచుకున్నారిలా.మాది ఉత్తరప్రదేశ్. అక్కడి సహారన్‌పూర్‌లో నేను పెరిగాను. నాన్న వ్యాపారం చేసేవారు. అమ్మ పెండ్లికి ముందు పైలట్. తర్వాత ఇంటి బాధ్యతలు చూసుకునేది. నాన్నను చూస్తూ పెరిగాను కాబట్టి కస్టమర్లతో ఎలా వ్యవహరించాలి, వ్యాపారాన్ని ఎలా నడపాలన్నది సులభంగానే అర్థమైపోయింది. నాకు ఏ పనైనా సృజనాత్మకంగా చేయడం ఇష్టం. ఏ వ్యాపారానికైనా అదే అసలైన పెట్టుబడి. ఆ సృజనకు అధ్యయనం తోడుకావాలి. అందుకే, పెద్ద చదువుల కోసం ఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీని ఎంచుకున్నాను. పోస్ట్ గ్రాడ్యుయేషన్ కూడా చేశాను. ఢిల్లీలోనే కొన్ని ప్రసిద్ధ సంస్థలతో కలిసి పనిచేశాను. పెండ్లి తర్వాత ముంబై వచ్చాను. ఇక్కడ మనీశ్ మల్హోత్రా, రేణు టండన్, అంజు మోదీలాంటి బ్రాండ్లలో ఫ్యాషన్ డిజైనర్‌గా పనిచేశాను. తొలినుంచీ సొంతంగా ఒక బ్రాండ్ పెట్టాలన్న ఆలోచన ఉండేది. మా వారు నకుల్ అగర్వాల్‌ది కూడా వ్యాపార నేపథ్యమే. నేను సొంతంగా బిజినెస్ ప్రారంభిస్తానంటే ఆయన



ప్రోత్సహించారు. నాకంటూ ఒక గుర్తింపు ఉండటం మంచిది అని చెప్పారు. దీంతో, 2012లో 'టూ వైట్ బర్డ్స్' పేరిట దుస్తుల బ్రాండ్ ఏర్పాటు చేశాను. ఇండియన్, వెస్టర్న్ డిజైన్ల ఫ్యూజన్‌గా డ్రెస్‌లను డిజైన్ చేశాను. అలా మొత్తంగా 14 ఏండ్లు ఫ్యాషన్ డిజైనింగ్ రంగంలో పనిచేశాను.

### అదే మలుపు

ఇలా పనిచేస్తూనే ముంబయిలోని మా కొత్త ఇంటి డిజైనింగ్ పనీ చూసేదాన్ని. మా కలల సౌధాన్ని అందంగా అలంకరించడానికి మంచి ఆర్ట్‌పీస్‌లు, హోమ్‌డెకార్ ఎక్కడ దొరుకుతాయా అని వెతికేదాన్ని. ఇటాలియన్, ఫ్రెంచ్, అమెరికన్%ా% ఇలా ఒక్కో బ్రాండ్‌కు సంబంధించిన వస్తువు ఒక్కో చోట దొరికేది. కార్లు, కాస్మెటిక్స్, దుస్తులు భారత్‌లో దొరికినట్టుగా ఈ హోమ్‌డెకార్‌లను అమ్మే బ్రాండ్స్ నాకెక్కడా కనిపించలేదు. దీంతో నేను మా ఇంటిని డిజైన్ చేసుకోవడానికి ప్రపంచమంతా చుట్టాల్సి వచ్చింది. కానీ నాలాగే విలాసవంతమైన ఇంటి అలంకరణ సామగ్రిని ఇష్టపడేవాళ్లు ముంబైలో చాలామంది ఉన్నారు. వాళ్లకు కూడా వీటిని అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో 2022లో 'మైసన్ సియా' స్థాపించాను. ఖరీదైన విదేశీ బ్రాండ్ల గృహాలంకరణ సామగ్రి అంతా మా స్టోర్స్‌లో అందుబాటులో ఉంటుంది. లేకపోయినా, ఆర్డర్ మీద తెప్పిస్తాను. పారిస్‌కు చెందిన కళాకారిణి కర్తిని థామస్, డచ్ డిజైనర్ మార్సెల్ వాండర్స్, ఫ్రాన్స్‌కి చెందిన ప్రముఖ ఆర్టిస్ట్ అతీనా జహాంతీలాంటి వాళ్లతోపాటు అనేక డిజైనింగ్ హౌస్‌లకు చెందిన కళారూపాలు ఉంటాయిక్కడ. హైదరాబాద్ నవాబుల నగరం. విలాసవంతుల చిరునామా. ఇక్కడి ప్రజల టేస్ట్ చాలా రిచ్. ఈ తరహా అలంకరణలను హైదరాబాదీలు ఇష్టపడతారని నేను దగ్గరనుంచి గమనించాను. అందుకే మా రెండో బ్రాంచ్ ఇక్కడే నెలకొల్పాం. త్వరలోనే కస్టమైజ్డ్ ఫర్నిచర్, ప్లేజోన్‌ల రంగంలో కూడా అడుగు పెడుతున్నాం. మరింత మందికి మా సేవలు అందించేందుకు ఇతర నగరాల్లోనూ స్టోర్లు తెరిచే ఆలోచనలో ఉన్నాం.

### అదో సవాలు

నాకు ముగ్గురు పిల్లలు. అందరూ ఐదేండ్ల లోపువాళ్లే. నా కెరీర్‌లో ఏదైనా సవాలు ఉందంటే వాళ్లను చూసుకుంటూ వ్యాపారం నిర్వహించడమే. మా అమ్మ తొలితరం పైలట్లలో ఒకరు. కానీ ఇంటి కోసం కెరీర్ వదిలేశారు. అలా కాకుండా ఇంటినీ కెరీర్‌నీ చూసుకుంటూ ముందుకెళ్లమని ఆమె ఎప్పుడూ నన్ను ప్రోత్సహిస్తారు. ఆడవాళ్లకు అమ్మతనం అన్నది వరమే కాదు, కెరీర్ పరంగా సవాలు కూడా. కానీ ఈతరం మహిళ రెండిటినీ సమన్వయం చేసుకోగలదు. రెండు బాధ్యతల్లోనూ విజయం సాధించగలదు. నేను అదే తోవలో ఉన్నాను.

# సిమ్లా-మనాలికి ప్లాన్ చేస్తున్నారా..?

2023 సంవత్సరం ముగింపునకు వచ్చేసింది. 2024 సంవత్సరానికి వెల్‌కం చెప్పేందుకు అందరూ రెడీ అవుతున్నారు. అయితే, చాలా మంది వినూత్నంగా న్యూ ఇయర్‌ను సెలబ్రేట్ చేసుకోవాలని భావిస్తుంటారు. స్నేహితులు, కుటుంబికులతో కలిసి పార్టీలు జరుపుకోవడం లేదంటే విహార యాత్రలకు ప్లాన్ చేసుకుంటారు. ఈ క్రమంలో భారత్‌లోని అనేక పర్యాటక ప్రాంతాలను సందర్శించవచ్చు. న్యూ ఇయర్ సందర్భంగా పర్యాటక ప్రాంతాలకు తాకిడి పెరుగుతుంటుంది. ఈ క్రమంలో ఏదైనా పర్యాటక ప్రాంతానికి వెళ్లాలనుకుంటే.. వెళ్లబోయే ప్రాంతానికి సంబంధించిన పూర్తి సమాచారం తెలుసుకొని వెళ్లే సమయంతో పాటు పర్యటనను సాఫీగా సాగేందుకు అవకాశం ఉంటుంది. ఈ న్యూ ఇయర్‌కు హిమాచల్‌ప్రదేశ్‌లోని హిల్ స్టేషన్స్‌ను సందర్శించాలనుకుంట ున్నారా..? అక్కడ హెూటల్స్ ఎంత ఖర్చవుతుంది ? సందర్శించాల్సిన ప్రాంతాలు ఏమున్నాయ్.. అక్కడి వాతావరణం ఎలా ఉంటుందో తెలుసుకుందాం రండి..!

### సిమ్లా-మనాలి పర్యటన..

శీతాకాలం సీజన్‌లో హిల్ స్టేషన్ల అందం మరింత పెరుగుతుంది. హిమాచల్ ప్రదేశ్‌లోని అనేక హిల్ స్టేషన్లలో హిమపాతం కనిపిస్తుంది. మంచుతో కప్పబడిన ప్రాంతాలను చూసేందుకు సుదూర ప్రాంతాల నుంచి పర్యాటకులు తరలివస్తుంటారు. ప్రతి సంవత్సరం నూతన సంవత్సరం సమయంలో సిమ్లా-మనాలిలో పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. ఈ ఏడాది ఒక్క క్రిస్మస్ సందర్భంగా సిమ్లాలో ఒక్కరోజే 13 వేలకుపైగా వాహనాలు వచ్చాయి. ఇందులో 6వేలు సోలన్ నుంచి సిమ్లాకు, దాదాపు 3వేల వాహనాలు సిమ్లా నుంచి సోలాన్‌కు వెళ్లాయి. మనాలిలో సైతం దాదాపు పరిస్థితి ఉన్నది. పర్యాటకులతో కిటకిటలాడుతున్న సిమ్లా, మనాలిలో ట్రాఫిక్ జామ్ సమస్య ఎదురైంది. కొత్త సంవత్సరం సందర్భంగా ట్రాఫిక్ సమస్య ఎదురయ్యే అవకాశం ఉన్నది. వాహనాల్లో వెళ్లాలనుకుంటే మాత్రం వారాంతంలోపే పర్యాటక ప్రాంతాలకు చేరుకోవాలి. ఎక్కువ మంది పర్యాటకులు లేని ప్రదేశాలకు వెళ్తే కొత్త వేడుకలను ఆనందంగా జరుపుకునే వీలుంటుంది.

### సిమ్లా-మనాలి చేరుకోవడం ఎలా?

ఢిల్లీ నుంచి సిమ్లా దాదాపు 343 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఎనిమిది గంటల్లోనే అక్కడికి చేరుకోవచ్చు. రైలులో వెళ్లినట్లయితే కల్కా నుంచి రైలు మారాల్సి ఉంటుంది. రైలు మార్గంలో బరోగ్ సమీపంలో కిలోమీటర్ కంటే ఎక్కువగా విస్తరించి ఉన్న పొడవైన సొరంగం నుంచి అద్భుతమైన దృశ్యాలను వీక్షించేందుకు అవకాశం ఉంటుంది. ఢిల్లీ నుంచి మనాలికి దాదాపు 503 కిలోమీటర్లు. మనాలికి చేరుకునేందుకు 12 గంటల సమయం పడుతుంది. ఢిల్లీ నుంచి అంబాలా క్యాంట్ వరకు రైలు అందుబాటులో ఉంది. అక్కడ నుండి బస్సుల్లో మనాలికి చేరుకోవచ్చు.

### సిమ్లా-మనాలిలో హెూటల్ ఛార్జీలు

పర్యాటకుల సంఖ్య పెరగడంతో చాలా వరకు హెూటల్స్ న్యూ ఇయర్‌కు ముందుగానే బుకింగ్స్ అవుతున్నాయి. తక్కువ ధరల్లో హెూటల్స్ గదులు పొందడం కొంత కష్టంగా మారుతుంది. శీతాకాలం సీజన్ కావడంతో పర్యాటకులు భారీగా వస్తుండడంతో హెూటళ్లలో రూమ్ ధరలు సైతం పెరుగుతున్నాయి. న్యూ ఇయర్‌కు ఏదైనా పర్యాటక ప్రాంతానికి వెళ్లనున్నట్లయితే.. ముందుగా ఆన్‌లైన్ హెూటల్ బుకింగ్ చేసుకుంటే బెటర్. తద్వారా అక్కడికి చేరుకున్న రూమ్‌ల కోసం



తిరగాల్సిన పని ఉండదు. అదే సమయంలో ఎక్కువ ధర పెట్టాల్సిన అవకాశం రాకుండా ఉంటుంది. న్యూ ఇయర్ సందర్భంగా సిమ్లాలో హెూటల్ ఛార్జీ రూ.1,500 కంటే ఎక్కువగానే ఉంటుంది. మనాలిలో ఒకే రోజుకు రూ.1000 వరకు హెూటల్ గదులు అందుబాటులో ఉంటాయి. రద్దీ అధికంగా ఉన్న సమయంలో గదుల రేట్లను పెంచే అవకాశాలుంటాయి. ఈ క్రమంలో అడ్వాన్స్‌డ్ బుకింగ్ చేసుకుంటే ఇబ్బందులుండవు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# అట్లీ దర్శకత్వంలో

'పుష్ప' చిత్రంతో పాన్ ఇండియా స్టార్‌గా అవతరించారు అగ్ర హీరో అల్లు అర్జున్. ఇక 'జవాన్' చిత్రంతో దేశవ్యాప్తంగా తిరుగులేని ఫాలోయింగ్‌ను సంపాదించుకున్నాడు తమిళ దర్శకుడు అట్లీ. మరి వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా అంటే అభిమానులకు ఇక పండగే. తాజా సమాచారం ప్రకారం ఈ ప్రెస్టిజీయస్ ప్రాజెక్ట్‌కు రంగం సిద్ధమవుతున్నట్లుగా తెలిసింది. ప్రస్తుతం అల్లు అర్జున్ 'పుష్ప-2' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఆగస్ట్ 15న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమా అనంతరం అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ సినిమా పట్టాలెక్కుతుందని అంటున్నారు. ఇప్పటికే ఈ విషయమై ప్రాథమిక చర్చలు పూర్తయ్యాయని సమాచారం. అగ్ర నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ ఈ భారీ పాన్ ఇండియా చిత్రాన్ని తెరకెక్కించబోతున్నదని అంటున్నారు. అయితే ఈ వార్తల్లో నిజమెంతో తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.



# రెట్టింపు వినోదం ఖాయం

'డీజే టిల్లు' చిత్రం ద్వారా యూత్‌కు బాగా చేరువయ్యారు హీరో సిద్ధు జొన్నలగడ్డ హైదరాబాద్ బస్తీ యువకుడిగా ఆయన పండించిన హాస్యం అందరికి గుర్తుండిపోయింది. ఇప్పుడీ సినిమాకు సీక్వెల్‌గా 'టిల్లు స్వేర్' తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. మల్లిక్ రామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయిక. మార్చి 29న ప్రేక్షకుల ముందుకురానుంది. వాలెంటైన్స్ డేను పురస్కరించుకొని బుధవారం ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. ప్రేయసి రాధిక కారణంగా చిక్కుల్లో పడ్డ టిల్లు.. సీక్వెల్‌లో కూడా అదే తరహా సమస్యలను ఎదుర్కొంటూ కనిపించారు. ఆద్యంతం హాస్య ప్రధానంగా ఊహించని ట్విస్ట్‌లతో ట్రైలర్ ఆసక్తిని పెంచింది. తొలి భాగం కంటే రెట్టింపు వినోదంతో ఈ సినిమాను తెరకెక్కించామని, ఇప్పటికే విడుదలైన పాటలు వైరల్ అవుతున్నాయని, టిల్లు పంచే వినోదం ప్రేక్షకుల్ని కడుపుబ్బా నవ్విస్తుందని చిత్ర బృందం పేర్కొంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సాయిప్రకాష్ ఉమ్మడిసింగు, సంగీతం: రామ్ మిరియాల.

# ఉషా పరిణయం

సకుటుంబ కథా చిత్రాలతో ప్రత్యేకతను సంపాదించుకున్న సీనియర్ దర్శకుడు కె.విజయ్‌భాస్కర్ తెరకెక్కిస్తున్న ప్రేమకథా చిత్రం 'ఉషా పరిణయం'. 'లవ్ ఈజ్ బ్యూటీఫుల్' ఉపశీర్షిక. శ్రీకమల్, తాన్వీ ఆకాంక్ష జంటగా నటిస్తున్నారు. వాలెంటైన్ డే సందర్భంగా బుధవారం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. 'టాకీ పార్ట్ పూర్తయింది. త్వరలో విదేశాల్లో పాటలను చిత్రీకరించబోతున్నాం. ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా ఆకట్టుకుంటుంది. వినోదానికి పెద్దపీట వేస్తూ రూపొందిస్తున్నాం' అని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: సతీష్ ముత్యాల, సంగీతం: ఆర్.ఆర్. ధృవన్, నిర్మాణ సంస్థ: క్రాఫ్ట్ ప్రొడక్షన్, నిర్మాత, దర్శకత్వం: కె.విజయ్‌భాస్కర్.





# అనూహ్య మలుపులతో భామా కలాపం-2

ఆహా స్టూడియోస్‌తో కలిసి బాపినీడు, సుధీర్ ఈదర డ్రీమ్ ఫార్మర్స్ సంస్థ నిర్మించిన చిత్రం 'భామా కలాపం-2'. అగ్ర కథానాయిక ప్రియమణి ప్రధాన పాత్రలో నటించారు. సీరత్ కపూర్, శరణ్య, రఘు ముఖర్జీ, బ్రహ్మాజీ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. అభిమన్యు తడిమేటి దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ నెల 16 నుంచి ప్రముఖ ఓటీటీ సంస్థ ఆహాలో స్ట్రీమింగ్ కానుంది.ఈ సందర్భంగా చిత్ర యూనిట్ బుధవారం మీడియాతో ముచ్చటించింది. హీరోయిన్ ప్రియమణి మాట్లాడుతూ.. "భామా కలాపం-2'లో అన్నీ డబుల్ ఉంటాయి. ఎక్కువ థ్రిల్స్, ట్విస్ట్‌లతో ఈ సినిమా కథ ఆసక్తికరంగా ఉంటుంది. మహిళ తలుచుకుంటే ఏదైనా సాధించగలదని ఈ చిత్రం ద్వారా తెలియజెప్పాం' అని చెప్పారు. 'నేను కాలేజీలో చదువుకుంటున్నప్పటి నుంచీ ప్రియమణి గారికి అభిమానిని. ఆమెతో వరుసగా రెండు సినిమాలు చేయడం ఆనందంగా ఉంది' అని దర్శకుడు అన్నారు.



# రెడ్ డ్రెస్ లో పరేషాన్ చేస్తున్న కేతిక శర్మ

# ఏసిపి శ్రీనివాస రావును కలిసిన దత్తులూరి అశోక్.



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రావు ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన దత్తులూరి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దత్తులూరి అశోక్, దత్తులూరి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దత్తులూరి బాలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏసిపి శ్రీనివాస రావును కలిసిన. ఎం.విఠల్.



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రావు ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి,పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.విఠల్, ప్రధాన కార్యదర్శి బి.విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేసిన రేణుక చౌదరి, అనిల్ కుమార్ యాదవ్.





**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**



రాజ్యసభ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేసినరేణుక చౌదరి, అనిల్ కుమార్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం."తెలంగాణ శాసన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీపా దాస్ మున్షీ చేతుల మీదుగా రాజ్యసభ అభ్యర్థులుగా నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన రేణుక చౌదరి, అనిల్ కుమార్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేసిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

# మాజీ మంత్రి పొన్నాలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జంగిటి రాజు....!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మాజీ మంత్రి ,రాజకీయ చాణిక్యుడు పొన్నాల లక్ష్మయ్య జన్మదినోత్సవ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు జంగిటి రాజు హైదరాబాదులో వారి నివాసంలో కలిసి పూల మొక్కను అందించి , శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మాజీ మంత్రిగా తెలంగాణ తొలి పీసీసీగా ప్రజలకు సేవలు అందించిన రాజకీయ చాణిక్యుడు పొన్నాల లక్ష్మయ్య అని ,వారి హాయంలోనే జనగామ నియోజకవర్గంలో బీడు భూములకు నీరు అందించిన ఘనత పొన్నాల లక్ష్మయ్యది అని కొనియాడారు... వారి నాయకత్వని బలపరుస్తూ రానున్న రోజుల్లో వారికి బిఆర్ఎస్ పార్టీలో ఉన్నత పదవులు రావాలని ఆశిస్తున్నట్లుగా తెలియజేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి, క్రాంతి, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# వైద్యగురువు మనోహర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:**

ఆయుర్వేద వైద్య విధానానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు శ్రీశ్రీశ్రీ స్వామి శివానందపరమహంస సిద్ధాంతి ఆయుర్వేద సమ్మేళనం కృషి చేస్తున్నదని వైద్య గురువు మనోహర్ అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామం శుభోదయం ఫంక్షన్ హాలులో జరిగిన తెలంగాణ, ఎపి, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వైద్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పారాంపరిక వైద్యం ఇంటింటికి వైద్యం రావాలని ఆయన కోరారు. మన చుట్టూ ఉన్న మొక్కలు, చెట్లు, వంటింట్లో ఉండే మిరియాలు, శొంఠి రోగ నిరోధక శక్తి, ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయని వాటిని నిర్లక్ష్యం చేస్తున్నామన్నారు. క్యాన్సర్, కాలేయా, గుండె సంబంధించిన రోగాలకు ఆయుర్వేదంలో వైద్యముందని ఆయన అన్నారు. కార్బన్ ఫుడ్ వల్ల క్యాన్సర్ వస్తుందని ఆ ఫుడ్ త్యాజించాలని ఆయన అన్నారు. సహదేవి ఆకులు, అడవి బంతి మొక్కల ఆకులు అన్ని రోగాల నివారిణి అని పేర్కొన్నారు, మూడు రాష్ట్రలకు చెందిన వైద్యులు వారికి తెలిసిన వైద్యం గురించి



పరస్పరం చర్చించుకుని విషయ పరిజ్ఞానం పెంచుకునేందుకు సమావేశాలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఆయుర్వేదంలో అంధులకు కంటి చూపు వచ్చేలా చేయగలిగే శక్తి ఉందని, రెండో రోజు శుక్రవారం సమావేశం ముగింపు నాడు సాయంత్రం కంటి చూపు మందు ఉచితంగా వేస్తామని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కర్ణాటకకు చెందిన వైద్యులు జి. రవికుమార్ మాట్లాడుతూ ఆయుర్వదాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. తిరుపతి వైద్యులు కృష్ణంరాజు మాట్లాడుతూ వాత, పితా, కాప వల్లనే అనారోగ్యమని, ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారంలో మార్పు రావాలని కార్బన్ ఫుడ్ మానాలన్నారు. అన్ని రోగాలకు ఆయుర్వేదమే పరిష్కారమని అణు ఇంధన శాఖలో రిటైర్డ్ అధికారి ఉప్పల వాసు అన్నారు. సమావేశంలో పండిట్ శ్రీనివాస్, గోదావరిఖని వైద్యులు చిరురాల రవిందర్, కడప చిరాయుష్ ఖాదర్, వాసు, సురేంద్రనాయుడు, సత్యనారాయణ, దుర్గాప్రసాద్, వైస్ ఎంపిపి అమరావతి సైదులు పాల్గొన్నారు.

# జనగామలో ఘనంగా మాజీ మంత్రివర్యులు పొన్నాల లక్ష్మయ్య జన్మదిన వేడుకలు...







**జనగామ ,అక్షిత ప్రతినిధి:**

గురువారం రోజున మాజీ మంత్రివర్యులు పొన్నాల లక్ష్మయ్య గారి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని పొన్నాల యువసేన ఆధ్వర్యంలో జనగామ చౌరస్తాలో కేక్ కట్ చేసి అనంతరం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ధర్మపురి శ్రీనివాస్ నీల రామ్ మనోహర్, నీల యాదగిరి, మల్లిగారి రాజు, ఎండీ ఆన్వర్ ,ఎండీ మాజీద్ ,గుర్రం నాగరాజు, గురువయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, నాగమళ్ళ శ్రీనివాస్, దేవరాయ నాగరాజు, ఉడుగుల నర్సింహులు, పానుగంటి ప్రవీణ్ ,కొన్నే మహేందర్ రెడ్డి, సాలెంద్ర శ్రీనివాస్, పరశురాములు, శ్రీనివాస్ రెడ్డి ,బిర్రు నరసింహులు, నరేష్ గౌడ్ , మూడ శ్రీనివాస్, యాట క్రాంతి కుమార్, సౌడ మహేష్ ,ఊళ్లేంగుల సందీప్, బాల్నే నరేష్ ,ఎండీ ఫయాజ్ సుల్తాన్ ,గోవింద్ రెడ్డి, రఘు ఠాకూర్ ,కొలనుపక్ శివరాజ్, ఎండీ అజామ్, ఎండీ అలిమోద్దిన్ మరియు రాజ్‌కుమార్ ఆర్ (మీడియా ఇంచార్జి) పాల్గొన్నారు.

# దివ్యంగుడికి పొన్నాల చేయూత, సహాయం...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

కొలువు దొరికిన హైదరాబాద్ లో ఉండేందుకు నివాస వసతి లేక ప్రైవేట్ ఉద్యోగం లో చేరలేని పరిస్థితి లో ఉన్న ఓ దివ్యంగుడికి మాజీ మంత్రివర్యులు శ్రీ పొన్నాల లక్ష్మయ్య చేయూతనిచ్చారు. ఉన్నత చదువులు చదివి..రెండు సార్లు గ్రూప్ 1 ప్రిలిమ్స్ లో ఉత్తెర్నుడైన, పాలకుర్తి కి చెందిన ఏనుగు తల నాగరాజు హైదరాబాద్ లో ప్రైవేట్ కంపెనీ లో చేరేందుకు నెలరోజుల వసతి గృహ చార్జీల కోసం ఇబ్బంది పడుతున్నారు...విషయం తెల్సుకున్న పొన్నాల లక్ష్మయ్య గారు %=o%..6000 ఆర్థిక సహాయాన్ని అందించారు..ఈరొజు ఆయన పుట్టిన రోజు సందర్భంగా పొన్నాల యువసేన నాయకులు ధర్మ పురి శ్రీనివాస్ ఎండీ మాజీద్ సౌడ మహేష్ గోవింద్ రెడ్డి కొలను పాక శివరాజ్ ఫయాజ్ రాజేష్ లు నాగరాజుకు ఈ సహాయాన్ని అందించడం జరిగింది...

# ఘనంగా తిమ్మాపురం జన్మదిన వేడుకలు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం వెల్లంకి, సర్నేనిగూడెం ఎంపీటీసీ, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తిమ్మాపురం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల



వీరేశం హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజా ప్రతినిదులు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# అంతర్గత రోడ్ల నిర్మణానికి కృషి

**రామన్నపేట పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతా**

**పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి**

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట పట్టణంలో అంతర్గత రోడ్ల నిర్మణానికి కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. గురువారం రామన్నపేట పట్టణంలోని 20.00 లక్షలు,సిరిపురం లో 10. 00 లక్షలు, వెల్లంకి లో 15.00 లక్షలు వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డుల పనులకు ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామన్నపేట పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతా అని అయన అన్నారు. అదే విధంగా ప్రతి మండలంలో వున్నా గ్రామాలను ఆదర్శ గ్రామాలకు తీర్చిదిద్దుతా అని అన్నారు. గ్రామాల రూపురేఖలను మార్చి ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులను తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. ప్రజా సంక్షేమం విషయంలో ప్రభుత్వం రాజీపడే ప్రసక్తి లేదన్నారు. నకిరేకల్ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నామని ఆయన అన్నారు. రామన్నపేట పట్టణాన్ని ఆదర్శ పట్టణ జాబితాలో చేర్చేందుకు ప్రజల సహకారం అవసరమని అన్నారు. పట్టణంలో పారిశుధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# టి టి డి కళ్యాణమండపం పున ప్రారంభోత్సవం







**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేసిన టిటిడి కళ్యాణ మండపం ను ఈరోజు రీఓపెనింగ్ చేశారు అందరికీ అందుబాటులో తక్కువ ధరలో శుభకార్యాలకు అందిస్తామని నిర్వాహకులు జగని ప్రసాద్ తెలిపారు ఈరోజు 108 హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం కళ్యాణ మండపంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**అక్షిత న్యూస్ రాయపర్తి**

మండల కేంద్రంలో ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందిన పోగులకొండ సోమక్క కుటుంబాన్ని గురువారం నాడు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, మండల పార్టీ అభివృద్ధి కమిటీ చైర్మన్ బిళ్ళ సుధీర్ రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, రాయపర్తి మాజీ సర్పంచ్ గారె నర్సయ్యలు పరామర్శించారు.

# పద్మ శ్రీ డా.కూరెళ్ల విఠలాచార్యకు సన్మానం

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరెళ్ల విఠలాచార్యునుభారత ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సాహిత్య విశిష్ట సేవలను గుర్తించి డా. కూరెళ్ల విఠలాచార్యకు పద్మ శ్రీ పురస్కారం లభించిన సందర్భంగా తన స్వగృహంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంగుల రాజి రెడ్డి,ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, నాయకులు పున్న నరసింహ, సిరిగి రెడ్డి మల్లా రెడ్డి, గుత్తా నరసింహ రెడ్డి, ఉన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
శుక్రవారం, 16 ఫిబ్రవరి 2024
పేజీలు : 8



## బీసీ చౌక్ పుస్తకావిష్కరణ



వార్త 8లో

# గంజాయితో యువత చిత్తు



- బాధ్యత గల అధికారులు గంజాయికి సహకరించవద్దు
- పిల్లల తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలి
- గంజాయి డ్రగ్స్ తో జాగ్రత్త!

2లో




విద్యార్థులు యుక్త వయసులో విద్యాబుద్ధులు నేర్చుకుని, ఉన్నత విద్య, ఉద్యోగాలు సాధించాల్సిన యువత గంజాయికి అలవాటు పడి తమ బంగారు భవితను చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు తెస్తాడని తల్లిదండ్రులు కలలు కంటుంటే విరు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. నాడు పట్టణాలకే పరిమితమైన గంజాయి భూతం నేడు గ్రామాలకు పాకింది.



## మతం పేరుతో ప్రభుత్వ ఆస్తులు అమ్ముతున్న బిజెపి... ప్రశ్నిస్తే అరెస్టులు

వార్త 8లో

## సంత్ సేవాలాల్ చూపిన మార్గం నిత్య అనుసరణీయం

నల్లమోతు భాస్కర్ రావు

వార్త 8లో





## ధర్మబిక్షం జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

వార్త 8లో

వార్త 2లో



## పాల రైతుల బకాయిలు వెంటనే చెల్లించాలి...

## ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారిగా ఆఫ్రిన్ సిద్ధిఖీ బాధ్యతలు స్వీకరణ

ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా రవాణా శాఖాధికారిగా ఆఫ్రిన్ సిద్ధిఖీ నియమితులయ్యారు. ఈ మేరకు గురు వారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె పెద్దపల్లి జిల్లా రవాణాశాఖా అధికారిగా విధులు నిర్వర్తించి బదిలీ ఇక్కడకు వచ్చారు. ఇక్కడ ఇన్చార్జ్ డీటీఓగా ఉన్న గౌస్ పాషా ఎంవీఐగా కొనసాగనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ ను కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. పలువురు ఆర్టీవో కి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.





## క్యాలెండర్ అవిష్కరించిన బల్దియా ఇంఛార్జి కమీషనర్

వార్త 8లో

# గంజాయితో యువత చిత్తు

## బాధ్యతగల అధికారులు గంజాయికి సహకరించవద్దు

## పిల్లలతల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలి

## గంజాయి డ్రగ్స్ తో జాగ్రత్త!

**అక్షిత న్యూస్ మాడుగుల పల్లి:**

విద్యార్థులు యుక్త వయసులో విద్యాబుద్ధులు నేర్చుకుని, ఉన్నత విద్య, ఉద్యోగాలు సాధించాల్సిన యువత గంజాయికి అలవాటు పడి తమ బంగారు భవితను చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు తెస్తాడని తల్లిదండ్రులు కలలు కంటుంటే విరు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. నాడు పట్టణాలకే పరిమితమైన గంజాయి భూతం నేడు గ్రామాలకు పాకింది. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడుతూ చోరీలకు పాల్పడుతూ, ఇతరుల పై దాడులు చేస్తూ ప్రమాదాలకు పాల్పడడం, ప్రేమ వ్యవహారాలు తదితర కారణాలే కాకుండా తల్లిదండ్రులను డబ్బులు అడగడం ఇవ్వకపోతే దాడులు చేస్తున్నారని ఆరోపణలు కూడా వినిపిస్తుంన్నాయి. మండల పరిసర గ్రామాలలోని కొంత మంది యువత గంజాయి మత్తులో జోగుతున్నారు.గంజాయి మాఫియా ఇంటర్, డిగ్రీ విద్యార్థులే లక్ష్యంగా కొన్ని గ్రామాలను, గ్రామ శివారులో ఉన్నగుట్టలను, అడ్డం గా చేసుకొని వ్యాపారానికి దిగారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. యువకులే మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు కూడా తెలుస్తోంది. మాడుగుల పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మాడుగులపల్లి గ్రామ లో ఏపీజీబీ బ్యాంకులో పనిచేస్తున్నటువంటి ఓ అధికారి మండల కేంద్రంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ఏర్పాటు చేసి అన్న విషయం అందరికీ తెలిసిందే ఆ ఫాస్ట్ ఫుడ్ అమ్మతో దానికి తోడు గంజాయి అమ్ముతుండడం తెలుసుకున్న పోలీస్ ఫేమస్ రాజు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో పని చేస్తున్న వ్యక్తిపై కేసు చేసి వద్ద 700 గ్రాములు గంజాయి స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించారు. కొందరు యువకులు మద్యం, మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. సిగరెట్ లోని తంబాకును దులిపేసి దాని స్థానంలో గంజాయిని నింపుకొని దమ్ము లాగిస్తూ హుక్క తరహాలో యువకులకు అలవాటు చేసింది. మత్తుకు అలవాటు పడిపోయిన యువకులు నేరాలకు అలవాటు పడిపోతున్నారు.



**మత్తే ప్రపంచం..**

ఒకరితో ఒకరు స్నేహం చేస్తూ గంజాయి వ్యసనాన్ని అంటురోగంగా చేసుకుంటూ మత్తే ప్రపం చంగా యువత గంజాయికి బానిసౌవుతు ంది. బానిసలుగా మారిన యువకుల శరీరాకృతి సైతం మారిపోయి మానసిక రోగులుగా విచిత్రం గా వ్యవహరిస్తున్నారు. తొలి దశలో గుర్తించలేని తల్లిదండ్రులు ఆలస్యంగా తెలుసుకొని తమ పిల్లలకు కౌన్సిలింగ్ లు ఇప్పిస్తూ మామూలు స్థితికి తీసుకొచ్చేందుకు పడరాని పాట్లు పడుతున్నారు.

**తల్లి తండ్రులదే బాధ్యత..**

యువత పక్కదారి పడుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా లేకపోతే అనేక ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఉన్నాయి. పిల్లల తల్లిదండ్రులు వారి ప్రవర్తనను గమనిస్తూ ఉండాలి. కాలేజీలకు వెళ్తున్నారా లేదా, ఎవరితో తిరుగుతున్నారు, ఏం చేస్తున్నారు అనే అంశాలపై దృష్టి సారించాలి. లేదంటే పిల్లల భవిష్యత్తు పాడైపోతుందని వైద్యులు పేర్కొంటున్నారు. పిల్లల ప్రవర్తనలో ఏమాత్రం తేడా కనిపించినా తల్లిద ండ్రులు అప్రమత్తం కావాలని సూచిస్తున్నారు. మండలంలో పలు గ్రామాలలో చాక్లెట్ రూపంలో గంజాయి అమ్మడం జరుగుతుంది దాన్ని దానిని గమనించి పిల్లల తండ్రులను జాగ్రత్త వహించాలని కొంతమంది సామాజిక కార్యక్రమాలు చేసేవారు అంటున్నారు.

# యువత నైపుణ్యాలు ఉంటేనే ఉద్యోగాలు

## వౌనాభి స్కిల్స్ డెవలప్మెంట్ అకాడమీ ప్రారంభోత్సవంలో మహాత్మా గాంధీ యూనివర్శిటీ అర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ ప్రియ

**అక్షిత న్యూస్ నల్గొండ, మాడుగుల పల్లి:**

నల్లగొండ జిల్లా కేంద్రములో నిరుద్యోగ యువతీ యువకులకి నైపుణ్యాలు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు సాధించేలా యల్.పి. టి మార్కెట్ నందు మూడవ లైన్ మొదటి అంతస్తు నందు వౌనాభి స్కిల్స్ డెవలప్మెంట్ అకాడమీని డైరెక్టర్ ట్రైనర్ తీగల నాగయ్య ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్ అరుణ ప్రియ కళాశాల సిబ్బంది డాక్టర్ శ్యామ్ సుందర్,రిటైర్డ్ లెక్చరర్ డాక్టర్ అక్కెనపల్లి మీనయ్య,నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ దుర్గా ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరై వౌనాభి స్కిల్ డెవలప్మెంట్ అకాడమీని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరుణ ప్రియ మాట్లాడుతూ యువతి యువకులకు నైపుణ్యాలు ఉంటేనే ఉద్యోగాలు సాధ్యం అని నిరుద్యోగ యువతి యువకులు నైపుణ్యాలు నేర్చుకొని ఉద్యోగాలు సాధించాలని దానికి వౌనాభి స్కిల్స్ డేవేలప్మెంట్ అకాడమీ చాలా ఉపయోగపడుతుందని కావాలనుకున్న వారు జాయిన్ కావాలని ఆమె కోరారు.అనంతరం వోనాభి స్కిల్ డెవలప్మెంట్ అకాడమీ డైరెక్టర్ తీగల నాగయ్య ను మహాత్మా గాంధీ యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్,సిబ్బంది శు భాకాంక్షలు తెలియజేసి అభినందించారు.




# పాల రైతుల బకాయిలు వెంటనే చెల్లించాలి...

## -అసెంబ్లీలో గళం విప్పిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి....

**జనగామ, అక్షత ప్రతినిధి:**

పాల రైతుల బకాయిలు వెంటనే చెల్లించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.. గురువారం అసెంబ్లీ లో పలు అంశాలపై జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడారు..రాష్ట్రంలో పాల ఉత్పత్తి దారులు కొన్ని సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు..ముఖ్యంగా జనగామ నియోజకవర్గంలో పాల ఉత్పత్తి చాలా ఎక్కువగా జరుగుతుంది..వారు చాలా చిరు వ్యవసాయదారులు..రెండు లేదా మూడు బర్రెల మీద వారి జీవనం గడుస్తుంది..2 నెలలుగా వారికి సంబందించిన పైసలు రావటం లేదు..పాలను ఉత్పత్తి దారుల నుంచి తీసుకున్నా తరువాత సరిగ్గా క్వాలిటి లేదని ఇబ్బంది పెడుతున్నారు.విజయడైరీ తదితర డైరీల్లో క్వాలిటీ చెక్ ముందే సరి చేసుకోవాలి..కానీ హైదరాబాద్ కి వచ్చాక సరిగ్గా క్వాలిటీ లేదని తిప్పి పంపుతున్నారు..గత ప్రభుత్వం పాల ఉత్పత్తి దారులకు రూ.4ల కన్నా ఎక్కువ బోనసు పెంచిది....కానీ ఆ బోనస్ కూడా వారికి రావడం లేదు..కావున వెంటనే ఈ సమస్యలను పరిష్కారించాలని తమరి ద్వారా వ్యవసాయ శాఖ మంత్రిగారిని కోరుతున్నా...

# ఆక్సిజన్ కార్బన్ డయాక్సైడ్ రీ ఫిల్లింగ్ బ్రాంచ్ ను ప్రారంభించిన డాక్టర్. జాస్తి సుబ్బారావు

**కోదాడ అక్షిత ప్రతినిధి**

ఖమ్మం క్రాస్ రోడ్ నందు నూతనంగా ఏర్పాటు చేసినటువంటి



నీలగిరి ఇండస్ట్రియల్ గ్యాస్ ఆక్సిజన్ కార్బన్ డయాక్సైడ్ రీ పిల్లింగ్ బ్రాంచ్ ను డాక్టర్. జాస్తి సుబ్బారావు ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటలకు పరిశ్రమలకు అందుబాటులో నీలగిరి ఇండస్ట్రియల్ గ్యాస్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు దినదినాభివృద్ధి చెందుతున్న కోదాడ పట్టణంలో అత్యవసర సమయంలో ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి ఆక్సిజన్ బ్రాంచ్ లు ఎంత ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ట్రాక్టర్ ట్రాలీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్లయ్య సాగర్, రాజహంస హెూటల్ మోహన్, జయ సూర్య, ఫాషా, హిమామ్, నరేష్, నాగుల్ మీరా, తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ గారి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎల్. బి. నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**

ఎల్.బి.నగర్ ప్లై ఓవర్ క్రింద బంజారా నాయకులు గురువారం ఎర్పాటు చేసిన వారి యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం వారు చూపించిన మార్గం ఆదర్శనీయమని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో నాగోల్ డివిజన్ భా ర స పార్టీ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, నాయకులు రమావత్ రవి నాయక్ ,లింగం గౌడ్, రామావత్ రాములు నాయక్ ,ఆంగోత్ శ్రీనివాస్ ,కేతావత్ గోపాల్ నాయక్, సభావత్ కృష్ణ నాయక్, చౌహాన్, కేతావత్ జగన్,శ్రీశైలం, ఇస్లావత్ లక్ష్మణ్, ఇస్లావత్ గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ టిక్కెట్ బీసీ సామాజీక వర్గ నేతకు కేటాయించే అవకాశం

## -పరిశీలనలో బీసీ నేత మేళం శ్రీనివాస్ యాదవ్ పేరు





**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది.రాబోయో పార్లమెంట్ ఏన్నికల్లో ఖమ్మం ఎంపి స్థానం బీసీ కి చెందిన సీనీయర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పార్టీ వీర విధేయుడు మేళం శ్రీనివాస్ యాదవ్ టిక్కెట్ ఆశిస్తున్నారు.గత శాసన సభ ఎన్నికల్లో జిల్లాలో ఉన్న జనరల్ స్థానాల నుండి అప్పటి రాజకీయాల పరిస్థితులు వల్ల బీసీలకు ఒక్క టికెట్ కుడా ఇవ్వలేదు.ఖమ్మం జిల్లా ఆడబిడ్డ రేణుక చౌదరి కి రాజ్యసభ ఎంపి సీటు కేటాయించిన సందర్భంలో ఖమ్మం పార్లమెంటు స్థానాన్ని యాదవ సామాజిక వర్గానికి కేటాయించే అవకాశం ఉంది.అధిష్టానం సైతం బీసీ వర్గంలో రెండు పేర్లు పరీశీలించింది.అ రెండు పేర్లలో మేళం శ్రీనివాస్ యాదవ్ ఉన్నట్లు సమాచారం. మేళం శ్రీనివాస్ యాదవ్ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఎన్ ఏస్ యూఐ యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా జిల్లా గ్రంథాలయ కమిటీ సభ్యునిగా ఖమ్మం పార్లమెంటరీ టాస్కోర్స్ మెంబర్ గా పనిచేశారు. ఉన్నత విధ్యా వంతుడు గా వివాధ రహితుడు గా మంచి పేరు ఉంది.మొదటి నుండి సాంప్రదాయ కాంగ్రెస్ కుటుంబం నుండి వచ్చిన మేలం శ్రీనివాస్ యాదవ్ కి సీటు దక్కే అవకాశం ఉంది.గతంలో మధిర నియోజవర్గంలో ప్రస్తుత డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క కి సన్నిహితునిగా ఖమ్మం పార్లమెంటు ఎన్నికల సందర్భంగా రేణుకా చౌదరి కి అత్యంత దగ్గరగా ఉంటూ రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడైన సందర్భంలో జిల్లాలో ముందుకు నడుస్తున్న నాయకునిగా మేలం శ్రీనివాస్ యాదవ్ ముందున్నారు.అన్న ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఎంతో మంది పేదలకు నిస్సహాయులకు సహాయ సహకారాలు అందిస్తూ జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని గుర్తింపును పొందిన శ్రీనివాస్ యాదవ్ కి ఖమ్మం ఎంపి టిక్కెట్ కేటాయిస్తే బీసీలకు న్యాయం జరుగుతుం ది. గెలుపు సైతం ఈజీగా సాధ్యమవు తుంది.మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారికి న్యాయం జరుగుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు.బీసీ లకి కేటాయిస్తే ఖచ్చితంగ్ మేలం శ్రీనివాస్ యాదవ్ కే దక్కే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

# పెండింగ్ బిల్లుల చెల్లింపుపై ఎంపిడిఓ, ఎంపిఓలకు క్షేత్ర స్థాయి శిక్షణ....

**జనగామ, అక్షత ప్రతినిధి:**

గురువారం నాడు, జిల్లాలోని లింగాల ఘనపురం మండలం, నెల్లుట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎస్బీఎం లబ్ధిదారుల పెండింగ్ బిల్లుల చెల్లింపుపై ఎంపిడిఓ, ఎంపీఓ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పెండింగ్ లబ్ధిదారుల వివరాలన్నింటిని వారి వారి మండలాలకు చేరవేయడమైందన్నారు. ఈ నేపథ్యంలో 2018 నుంచి నేటి వరకు స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా మరుగుదొడ్లు మంజూరై కట్టినటువంటి లబ్ధిదారుల బిల్లుల చెల్లింపు వివరాలను మొబైల్ యాప్ లో నమోదు చేయాలన్నారు. రెండు రోజుల వ్యవధిలో ఈ ప్రక్రియ మొత్తం పూర్తి చేయాలని వారిని ఆదేశించారు. దీనికి సంబంధించిన శిక్షణను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా ఎస్బీఎం కోఆర్డినేటర్ కరుణాకర్ వారికి వివరించారు. ఈ మేరకు సంబంధిత మండలాల ఎంపిడిఓ, ఎంపీఓలకు కలెక్టర్ సూచనలు చేశారు. అలగే వివిధ అంశాలపై వారు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ మొగులప్పా, జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, అడిషనల్ డీఆర్డీఓ చంద్రశేఖర్, వివిధ మండలాలకు చెందిన ఎంపిడిఓలు, ఎంపీఓలు, తదితరులు పాల్గొన్నారు.



# అభినందనలు వెల్లువ.



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి బిజెపి సీనియర్ నాయకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు మరియు హర్షణ పల్లి సూర్యరావు గురువారం బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు జి.కిషన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్పగుత్యం అందించి శాలువతో సన్మానించారు, అదేవిధంగా తెలంగాణ శాసనసభ బీజేపీ ఫ్లోర్ లీడర్ గా నిర్మల్ ఎమ్మెల్యే అలేటి మహేశ్వర్ రెడ్డి నియమితులైన సందర్భంగా వారిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిర్పూర్ నుంచి నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా పాల్వాయి హరీష్ బాబు ని కూడ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

# జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన తుంగ అనూష




**చేర్యాల,ఫిబ్రవరి 15 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన తుంగ అనూష తండ్రి వెంకటేష్, గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పిఈటి రఫత్ ఉపాధ్యాయుని ప్రోత్సాహంతో అనూష చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభ కనబరిచింది. ఈమె అంచలంచలుగా క్రీడల్లో ఎదుగుతూ మండల స్థాయి నుండి జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో ఎన్నో అవార్డులు, ప్రశంస పత్రాలు అందుకున్నదని గ్రామస్తులు తెలిపారు. ఇటీవల పిఈటి సహకారంతో అనూష జాతీయస్థాయిలో హ్యాండ్ బాల్ పోటీలకు గాను, తెలంగాణ రాష్ట్ర క్రీడల్లో పాల్గొని జట్టుకు ఎంపికై,64వ జాతీయ స్కూల్ గేమ్స్ లో జాతీయస్థాయిలో ఫస్ట్ ప్లేస్ సాధించిన తుంగ అనుష అని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు అనూషను మరియు పిఈటి రఫ్పత్తు లను అభినందించారు.



# మియాపూర్ లో శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలలో పాల్గొన్న ప్రముఖులు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**



ఫిబ్రవరి 15 నాడు బంజారా ఆరాధ్య దైవం సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి సందర్భంగా నడిగడ్డ తండాలో మరియమ్మ దేవి, సేవలాల్ మహారాజ్ గుడి వద్ద చిత్రపటాన్ని పూలదండలు వేసి భోగ్ బండర కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మైదాన ప్రాంత గిరిజన రాష్ట్ర కన్వీనర్ వి. తుకారం నాయక్ అధ్యక్షన జరిగింది. ముఖ్య అతిథులు గా ఎం. సి. పి ఐ యు పార్టీ జాతీయ కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ , ఎమ్మెల్యే అరికే పూడి గాంధీ , కార్పొరేటర్ శ్రీకాంత్ , ఉస్మానియా యూనివర్సిటీ డాక్టర్ రామ్ సింగ్ , శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీష్ గౌడ్ , మోహన్ ముదిరాజ్ , మైదం శెట్టి రమేష్ , పల్లె మురళి లు పాల్గొనీ భోగ్ బండర కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జన్మించిన రోజు నుంచి 1739 ఫిబ్రవరి 15వ తేదీన అనంతపూర్ జిల్లా రాంజీనాయక్ తండాలో జన్మించాడు. ఈయనకు సేవాలాల్ అని నామకరణం చేశారు. సేవాలాల్ పెరిగిన తరువాత కొంతకాలంలో మేరమ్మగా పిలువబడే జగదాంబ ప్రత్యక్షమైన సేవాలాల్‌ని నాకు అప్పజెప్పమని భీమనాయక్‌ను అడుగుతుంది. అమ్మ వారికి ఇచ్చిన వాగ్దానం ప్రకారం సేవాలాల్ అందుకు ఒప్పుకోడు. తల్లిదండ్రులు సేవాలాల్‌ను అమ్మవారికి అప్పగిస్తుంటే నేను శాఖాహారిని జగదాంబ మాంసాహారి కనుక ఆమెకు నేను ఎలాంటి జీవాలను బలి చేయదలచు కోలేదని అంటాడు.సమస్త జీవకోటికి మాతృరూపం (తల్లిగా) వెలిసిన అమ్మభవాని గురించి అమ్మను పూజించాలని, కాని ఫలితం ఆశించవద్దని బంజారాలకు బోధించారు. సంత్ సేవాలాల్ మహరాజ్, హింస పాపమని, మత్తు, ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శపురుసుడయ్యారు. సేవాలాల్ మహరాజ్ ఆనాడు బంజార జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారు. ఆ తరుణంలో బంజారాలు ఆనాడు రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తూ ఉండేవారు. చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా నడిగడ్డ తండా, మియాపూర్, అల్విన్ చౌరస్తా, జే పి నగర్, నుండి పెద్ద ఎత్తున బైక్, ఆటో, కార్ ర్యాలీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ మాజీ అధ్యక్షుడు తిరుపతి నాయక్, సీతారాం నాయక్, హనుమంతు నాయక్, స్వామి నాయక్, గోపి నాయక్, లక్ష్మణ్ నాయక్, దశరథ నాయక్, శ్రీను నాయక్, సురేష్ నాయక్, నరసింహ, సుధాకర్, కృష్ణ పాల్గొన్నారు.

# జూనియర్ లెవెల్ లో ప్రథమ ద్వితీయ శ్రేణులను సాధించిన నర్మెట విద్యార్థులు.....

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**



నర్మెట్ట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దేశ్ పాండే పౌండేషన్ అధ్వర్యంలో "స్కిల్ ఇన్ విలేజ్" కార్యక్రమంలో భాగంగా ఈ నెల రోజులుగా విద్యార్థులను జూనియర్ మరియు సీనియర్ విభాగాలు జరిగిన పోటీ పరీక్షలలో తెలంగాణ రాష్ట్ర స్థాయి పరీక్షలో నర్మెట్ట ఉన్నత పాఠశాల విద్యార్థులు జూనియర్ లెవెల్ లో ప్రథమ, ద్వితయశ్రేణి విజయం సాధించి సందర్భంగా, పాఠశాల విద్యార్థులను మరియు హెడ్మాస్టర్ దేశి రెడ్డి నీ సన్మనించారు. అనంతరం ఎం.ఈ.ఓ దేశిరెడ్డి మాట్లాడుతూ సంస్థ చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ వారి సేవలను ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలని, సెంటర్ టీచర్లు శిల్ప, చంద్రకళ ను , సంతోష్, అనుపమ, టీచర్ యాదగిరి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ సంస్థ ప్రతినిధుల శిల్ప మరియు చంద్రకళ పాఠశాలఏస్ ఐ వి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# బహుమతులు అందజేత క్యూబ్ రూల్స్ ఫౌండేషన్

**అక్షిత న్యూస్ మాడుగుల పల్లి :**





క్యూబ్ రూట్స్ ఫౌండేషన్, నార్కెట్పల్లి-అద్దంకి-మేదర్మెట్ల నామ్ ఎక్స్ప్రెస్వే లిమిటెడ్ వారు సంయుక్తంగా మిర్యాలగూడలోని వైష్ణవి గ్రాండ్ హోటల్లో స్కాలర్షిప్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించియున్నారు. కమ్యూనిటీ డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా, 21 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 31 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు, పై చదువుల కోసం ఒక్కొక్కరికి రూ .10,000 చొప్పున స్కాలర్షిప్పు అందజేశారు.శ్రీ ఖాజన్ గౌడ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మిర్యాలగూడ రూరల్ సీఐ వీరబాబు వారు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు, ప్రముఖుల నుండి స్కాలర్ షిప్ చెక్కును అందుకుంటూ విద్యార్థులు ఉప్పొంగిపోయారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లొ రాంబాబు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అరుణ్ చక్రవర్తి, రెసిడెంట్ ఇంజనీర్, అనూజ్ మైత్రి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ ఐ హెడ్, క్యూబ్ హైవేస్ కంపెనీ ప్రతి నిధులు మాట్లాడుతూ క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ నార్కెట్పల్లి-అద్దంకి-మేదర్మెట్ల (నామ్) ఎక్స్ప్రెస్వే లిమిటెడ్ వారు సంయుక్తంగా 2019 నుండి ఇప్పటివరకు 353 స్కాలర్ షిప్ లను పంపిణీ చేయడంతో పాటు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు,స్థానిక యువత కొరకు 3 ఉచిత కంప్యూటర్ సెంటర్లను నడపడం, ఫర్నిచర్ కు సదుపాయం కల్పించడం వంటి కమ్యూనిటీ కార్యక్రమాల కొరకు క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ నార్కెట్పల్లి-అద్దంకి-మేదర్మెట్ల (నామ్) ఎక్స్ప్రెస్వే లిమిటెడ్ చురుకుగా పనిచేస్తోందని తెలియజేశారు. అలాగే, ప్రభుత్వ ఆసుపత్రులకు మెడికల్ కిట్లు, శానిటైజర్లు, మాస్కు, గ్లౌజులు, ఫేస్ షీల్డ్, పీపీఈ కిట్లను అందజేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ ఖాజన్ గౌడ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రూరల్ సీఐ కె.వీరబాబు శ్రీ. అనూజ్ మైత్రి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ , డిప్యూటీ ప్రాజెక్ట్ హెడ్ నర్సింగరావు, టి.ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల కుటుంబ సభ్యులు, ఇతర నామ్ సిబ్బంది టోల్ మేనేజర్ వెంకటేశ్వర్లు, మేఘన, షాహిదుల్ల, మధార్ ప్రజాప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్లాట్ బుక్ చేసిన పట్టా చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న తాసిల్దార్

**- అన్ని ఆధారాలున్నా మౌనం వహిస్తున్న తహసిల్దార్**

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండలంలోని చిట్టెంపాడు గ్రామానికి చెందిన ముమ్మడి రాంరెడ్డి తండ్రి మల్లారెడ్డి తన సొంత పట్టాభూమి సర్వే నెంబర్ 2 లో గల మొత్తం భూమి 0.13 గుంటలు ముమ్మిడి రాంరెడ్డి తండ్రి మరణించిన అనంతరం రాంరెడ్డి భార్య అయిన ముమ్మిడి చంద్రకళ పేరు మీదికి ధరణిలో భాగంగా నమోదు చేసుకున్నారు. ఇట్టి భూమిని చంద్రకళ మామగారైన రాంరెడ్డి పాఠశాల నిర్మాణం కొరకు ఐదు గుంటల భూమిని కేటాయించారు. ప్రస్తుతం పట్టాదారి అయినా ఉమ్మడి చంద్రకళ భర్త రాంరెడ్డి వారి కుమారుడు రమణారెడ్డి ఐదు గుంటలు పాఠశాల భవనానికి కేటాయిస్తూ ఎంఈఓ కి రాతపూర్వకంగా రాసిచ్చారు. మిగతా ఎనిమిది గుంటల భూమిని పట్టాదారి తమ అక్కర నిమిత్తం అమ్ముకోవడం జరిగింది. ఇట్టి భూమిని కొనుగోలుదారుపై పట్టా కొరకు స్లాట్ బుక్ చేసుకుంటే రిజిస్ట్రేషన్ చేయకుండా స్థానిక తాసిల్దార్ దేవా సింగ్ సాకుచెపుతూ రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుతు ఇబ్బందులకు గురి చేస్తు పట్టా చేయకుండా తాసిల్దార్ ఎందుకు మౌనం వహిస్తున్నారని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి భూమిపై ఆర్ ఐ నివేదికలో సర్వహక్కులు చంద్రకళకు చెందుతా యని నివేదిక ఇచిన్నప్పటికి తాసిల్దార్ రిజిస్ట్రేషన్ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. రిజిస్ట్రేషన్ చేయకపోతే తాసిల్దార్ కార్యాల యం ముందు పెట్రోల్ పోసుకొని చావడం తప్ప మాకు వేరే దిక్కు లేదని బాధితులు వాపోతున్నారు. ఇప్పటికైనా తాసిల్దార్ నిర్లక్ష్యాన్ని వీడి రిజిస్ట్రేషన్ చేయాలని పట్టాదారి వారితోపాటు చిట్టెంపాడు గ్రామస్తులు కోరుతూ ఇట్టి భూమిపై సర్వహక్కులు ముమ్మిడి చంద్రకళకే చెందుతాయని గ్రామస్తులు కూడా తెలుపుతున్నారు.



# జిల్లాలోని (20) మంది గురుకుల టీచర్ల అభ్యర్థులకు నియామకపత్రాల అందజేత....

**జనగామ, అక్షత ప్రతినిధి:**

గురువారం నాడు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఎల్బీ స్టేడియంలో గురుకుల టీచర్ల అభ్యర్థులకు ఉద్యోగ నియామకపత్రాలను అందజేయనున్న నేపథ్యంలో జిల్లా నుంచి ఎంపికైన (20) మంది అభ్యర్థులను ప్రత్యేక బస్సులో హైదరాబాదుకు తరలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో జెడ్పీ సీఈవో అనిల్ కుమార్ అభ్యర్థులతో కూడిన బస్సును జెండా ఊపి ప్రారంభించారు. వారితో పాటు జిల్లా స్థాయి అధికారులు సైతం వెళ్లినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఏవో వినోద్ కుమార్, చేనేత జౌళీ శాఖ ఏడీ చౌడేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



# క్రిస్టియన్ మైనార్టీలపై ఆర్ ఎస్ ఎస్ గుండాల దాడి అమానుషం

## -బిఎస్పీ జిల్లా అధ్యక్షులుబుర్ర ఉపేంద్ర సాహు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం జన్వాడ గ్రామంలో మెథడిస్ట్ చర్చిలో ప్రార్థనలు చేసుకుంటున్న క్రిస్టియన్ మైనారిటీలపై ఆర్ ఎస్ ఎస్ గుండాల దాడికి వ్యతిరేకంగా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు మాట్లాడుతూ జన్వాడలో బిజెపి ఆర్ఎస్ఎస్ గుండాలు మనువాద ఆధిపత్యకుల పార్టీలకు సంబంధించిన నాయకులు మూకుమ్మడిగా మెథడిస్ట్ చర్చి లోకి చొరబడి విచక్షణ రహితంగా ఇనుప రాడ్లు కర్రలతో దాడి చేసి 50 మందికి పైగా గాయపరచడం అమానుషం అన్నారు. నిత్యం దేశభక్తి గురించి మాట్లాడే బిజెపి దాని మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ గుండాలు ఈ దుశ్చర్యకు పాల్పడడం జరిగిందన్నారు. ఆర్ఎస్ఎస్ తో పాటు ఆధిపత్య పార్టీలకు సంబంధించిన నాయకులు దళిత క్రైస్తవులను కొట్టి గాయపరచడమే కాకుండా హతమార్చాలని ప్రయత్నించారని అన్నారు. ఈ దాడిలో 50 మందికి పైగా గాయపడగా ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని కి ఎనిమిది కిలోమీటర్ల దూరంలోనే ఈ దుశ్చర్య జరిగిందంటే ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అని అన్నారు. దాడిలో గాయపడిన వారిని పరామర్శించడానికి బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ వెళుతున్న క్రమంలో మార్గమధ్యంలోనే అరెస్టు చేయడం అ ప్రజాస్వామికం అన్నారు. ఘటన జరిగి మూడు రోజులు కావస్తున్న బిఎస్పి మినహా ఇప్పటివరకు ఒక్క రాజకీయ పార్టీ కూడా ఈ దాడి గురించి మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. కేవలం ముస్లిం క్రైస్తవ మైనారిటీలను ఓటు బ్యాంకుగా చూస్తున్నటువంటి పార్టీలకు బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ ఘటనలో పాల్గొన్నటువంటి దుండగులను అందరినీ వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ బాధితులకు అండగా ముస్లిం క్రైస్తవ మైనారిటీలను కాపాడుకోవడానికి రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు చేపట్టడానికైనా వెనకాడదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జీలు ఎం పుల్లయ్య నారపోగు ఉదయ్ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శులు అయితగాని శ్రీనివాస్ గౌడ్ బి ఉపేందర్ పల్లె పోగు విజయ్ బచ్చలకూరి బాలరాజు నాయకులు దారెల్లి రమేష్ షేక్ అఫ్జల్ వంశీ శ్రీనివాస్ నేమలి శ్రీకాంత్ రాజీవ్ బొడ్డు బాబురావు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్




## గిరిజనులు విద్య సామాజికపరంగా అభివృద్ధి సాధించాలి.. ఆర్డీవో సూర్యనారాయణ టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి

**కోదాడ అక్షిత ప్రతినిధి**

సేవాలాల్ మహరాజ్ ఆశయాలను సాధించాలని ఆర్డిఓ సూర్యనారాయణ అన్నారు. గురువారం కోదాడ లో ప్రభుత్వ పరంగా సేవాలాల్ జయంతి నిర్వహించి మాట్లాడారు. గిరిజన జాతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన ధన్యజీవి సేవాలాల్ అన్నారు. ఆయన త్యాగం తోనే గిరిజనులు విద్యా పరంగా సామాజికంగా అభివృద్ధి సాధించారన్నారు. గిరిజనులు అన్ని రంగాల్లో సాధించిన అభివృద్దే ఆయనకు ఇచ్చే నివాళులు అన్నారు. ప్రభుత్వం సేవాలాల్ జయంతికి గిరిజనులకు ప్రత్యేక సెలవు కేటాయించి సముచిత స్థానం కల్పించిందన్నారు. గిరిజనులకు ప్రభుత్వ పరంగా వచ్చే సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందేలా కృషి చేస్తానన్నారు. గిరిజన సంస్కృతి దేశానికి వన్నె తెచ్చిందన్నారు. గిరిజనుల జీవన విధానం నాగరికత చరిత్రలో నిలిచిపోతాయన్నారు గిరిజన కమ్యూనిటీ హాల్ స్థల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా గిరిజన సంఘాల నాయకులు పలువురు ప్రసంగించారు గిరిజన సంస్కృతిని ప్రతిభంభించే విధంగా నృత్య రూపకాలు ప్రదర్శించారు గిరిజన ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి వంగవీటి రామారావు మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య జడ్పిటిసి కృష్ణకుమారి, ఎంఈఓ సలీం షరీఫ్, పందిరి ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి , ఎస్ఎస్ రావు సైదా నాయక్ హాజీ నాయక్ హనుమ నాయక్ నందలాల్ నాయక్ కోటియా నాయక్ రాజు నాయక్ లచ్చిరాం డాక్టర్ దశరథ్ నాయక్ రవి నాయక్ జగ్గు నాయక్ భవ్ సింగ్ నాయక్ పద్మాబాయి కనకమ్మ కోదాడ కౌన్సిలర్లు గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.






# ఆమనగల్లు దేవాలయ చైర్మన్ ఏకగ్రీవఎన్నిక

## -చైర్మన్ గా తాళ్ల వెంకటేశ్వర్లు



**అక్షితప్రతినిధి వేములపల్లి**

మండలంలోని ఆమనగల్లు గ్రామం లోని శ్రీశ్రీశ్రీ పార్వతిరామ లింగేశ్వర స్వామి దేవస్థానం పాలకవర్గం ఏర్పా టుకుగాను గురువారంకాంగ్రేస్ పార్టీ గ్రామశాఖ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రేస్ నాయకుడు సామాజిక సేవకుడు తాళ్ల వెంకటేశ్వర్లు ను శ్రీశ్రీశ్రీ పార్వతిరామలింగే శ్వర స్వామిదేవాలయ కమిటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కష్టకాలంలో కాంగ్రేస్ పార్టీ బలోపేతం కోసం కష్టపడ్డ నాయకులకు గుర్తింపుగా తాళ్ల వెంకటేశ్వర్లు ను దేవాలయ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మాజీ ఎంపిటిసి వలంపట్ల అబ్రహం దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ వెంకటేష్ లు అన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో కాంగ్రేస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, దాతల సహకారంతో దేవాలయం తో పాటు గ్రామఅభివృద్ధికి తాళ్ల వెంకటేశ్వర్లు కృషి చేసి కాంగ్రేస్ పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు.

# సూర్యాపేట మున్సిపాల్టీ బడ్జెక్టు రూ 4405.70 లక్షలు

**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

గురువారం. సూర్యాపేటకు సంబంధించిన 2024-25 సం? బడ్జెటు సమావేశము నిర్వహించనైనది. ఇట్టి సమావేశములో రాబోవు ఆర్థిక సం?ము 2024-25 బడ్జెట్ను రూ. 87.05 కోట్లతో ఆమోదించడం జరిగినది. అందులో మున్సిపల్ సాధారణ నిధుల ద్వారా రూ. 39.50 కోట్లు, డిపాజిట్లు మరియు ఋణములు పద్దు క్రింద రూ. 4.05 కోట్లు మరియు వివిధ గ్రాంట్ల ద్వారా రూ. 43.50 కోట్లు రాగలవని అంచనా వేసినారు. జీతములకు రూ. 1450 లక్షలు, పారిశుధ్య నిర్వహణకు రూ. 398 లక్షలు, విద్యుత్ చార్జీల క్రింద రూ. 299 లక్షలు, (రుణముల) ఇఎస్ఎల్ విద్యుత్ చెల్లింపు రూ. 200 లక్షలు, గ్రీన్ బడ్జెట్ క్రింద రూ. 395.05 లక్షలు కేటాయించడం జరిగినది. ఇంజనీరింగ్ విభాగ నిర్వహణ కొరకు రూ. 342 లక్షలు, సాధారణ పరిపాలనా వ్యయం క్రింద రూ. 163 లక్షలు, పట్టణ ప్రణాళిక విభాగం ఖర్చు రూ. 30 లక్షలు కేటాయించడం జరిగినది. విలీన గ్రామాలకు వివిధ అభివృద్ధి పనులకు రూ. 224.00 లక్షలు, ప్రజా సౌకర్యాల పద్దు క్రింద రూ. 82 లక్షలు, వివిధ అభివృద్ధి పనుల కొరకు రూ. 367.45 లక్షలు కేటాయించడం జరిగినది మరియు 2023-24 ఆర్థిక సంవత్సర సవరించిన బడ్జెట్ ఆదాయము రూ. 104.04 కోట్లుగా ఆమోదిచనైనది. సూర్యాపేట పురపాలక సంఘ చైర్పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అధ్యక్షతన జరిగిన బడ్జెట్ సమావేశమునకు జిల్లా కలెక్టర్, వెంకట్రావు మరియు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సిహెచ్. ప్రియాంక పాల్గొన్నారు.



# త్రాగు నీరు వృధా చేస్తే చర్యలు తప్పవు: బల్దియా ఇంచార్జ్ కమిషనర్ రాధిక గుప్తా

**వరంగల్, అక్షిత బ్యూరో:**

త్రాగు నీరు వృధా చేస్తే చర్యలు తప్పవని బల్దియా ఇంచార్జ్ కమిషనర్ రాధిక గుప్తా హెచ్చరించారు. గురువారం బల్దియా పరిధి గోపాలపూర్ రోడ్, ద్వారక సాయి కాలనీ, రేణుకా ఎల్లమ్మ కాలనీ, కాకతీయ యూనివర్సిటీ ఫిల్టర్ బెడ్,లార్డ్ వృద్ధాశ్రమం తదితర ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి లో పర్యటించి నీటి సరఫరా, శానిటేషన్ స్థితిగతుల ను పరిశీలించి సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కమిషనర్ గోపాలపూర్ %శ% రోడ్ ప్రాంతంలో పారిశుద్య సిబ్బంది అటెండెన్స్ ను పరిశీలించారు, అక్కడే ఉన్న చెత్తను పరిశీలించి చెత్త ఎవరు వేశారని పండ్ల వ్యాపారిని అడిగి తెలుసుకున్నారు.ద్వారక సాయి కాలనీ,రేణుకా ఎల్లమ్మ కాలనీ ప్రాంతాల్లో పర్యటించే క్రమం లో స్థానికులతో మాట్లాడుతూ చెత్త బండి వస్తుందా ఎన్ని రోజుల కొకసారి వస్తుంది?అని వారిని అడిగి తెలుసుకున్నారు.గోపాల్ పూర్ ప్రాంతం లో స్థానికులు డ్రైనేజీ వాటర్ రోడ్డు పైకి వస్తుందని ఫిర్యాదు చేయగా స్పందించి సమస్యను తెలుసుకొని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. చెత్తను ఎప్పటికపుడు తొలగించాలని అన్నారు. ద్వారక సాయి కాలనీ రోడ్ నం.6 ప్రాంతం లో స్థానికుల ఫిర్యాదు చేస్తూ రోడ్ ఎత్తు అవడం వల్ల డ్రైనేజీ నీరు సక్రమం గా వెళ్ళడం లేదని తెలుప గా అక్కడ కల్వర్టు నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రేణుక ఎల్లమ్మ కాలనీ ప్రాంతంలో పర్యటించే నేపథ్యంలో స్థానికంగా ఉండే మహిళలను అడుగుతూ నీరు సక్రమంగా వస్తుందా? ఎంత సమయం వస్తుందని అడిగి తెలుసుకున్నారు? ఇదే ప్రాంతంలో త్రాగునీరు రోడ్డు పై వృధాగా పోవడాన్ని పరిశీలించిన ఇన్చార్జి కమిషనర్ నీరు అలా ఎందుకు వృధా చేస్తున్నారని? ఆన్ /ఆఫ్ అమర్చుకోవాలని సూచిస్తూ నీటిని వృధా చేస్తే చర్యలు తీసుకుంటామని నీరు వృధా చేయడానికి వీలు లేదని, నీటి వృధా వల్ల పల్లపు ప్రాంతాలకు నీరు ఎలా



అందుతుందని అగ్రహం వ్యక్తం చేశారు.రోడ్డు పక్కన చెత్తను గమనించి ఎందుకు చెత్తను తొలగించలేదని జవాన్ ను అడుగగా ట్రాక్టర్ చెడిపోయిందనే తెలుపగా ప్రత్యమ్యాయ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కాకతీయ ఫిల్టర్ బెడ్ యందు పర్యటించి ఫిల్టర్ బెడ్ నుండి ఏవిధంగా నగరానికి నీటి సరఫరా జరుగుతుందని అడుగగా మ్యాప్ ద్వారా ఇంజనీరింగ్ అధికారులు వివరించారు.ఈ సందర్భం గా నీటి క్లోరినేషన్ విధానాన్ని, నీటి నాణ్యత నిర్ధారణ పరీక్షలను పరిశీలించారు. ఇదే ఆవరణ లో ఉన్న కేంద్ర డ్రై రిసోర్స్ సెంటర్ (డి ఆర్ సి సి) నీ పరిశీలించి నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు.ఇదే క్రమం లో లార్డ్ వృద్ధాశ్రమం ను ఆకస్మికంగా తనిఖీ చేసి వృద్ధులకు అందుతున్న సేవలను వారిని అడిగి తెలుసుకొని నిర్వహణ తీరు సరిగా లేదని అందించే సేవలు నిర్వహించే రిజిస్టర్ లు ఆశాజనకం గా లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్, సి ఎం హెచ్ ఓ డా. రాజేష్, ఈ ఈ రాజయ్య, డి ఈ రవికుమార్, సానిటరీ సూపర్వైజర్ నరేందర్, సానిటరీ ఇన్స్పెక్టర్లు భీమయ్య భాషా నాయక్, ఏ ఈ రాగి శ్రీకాంత్ ఆర్ ఐ సురేష్ పాల్గొన్నారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అనిత కు మెమో జారి




**అక్షితన్యూస్ ఘట్కేసర్ గురువారం 15**

ఘట్కేసర్ మున్సిపాలిటీలో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగికి అనిత కు మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ గురువారం మెమో జారీ చేశారు ఇంటి పన్ను కోసం చెల్లించిన డబ్బులు రూ.48,500 తీసుకొని రసీదు ఇవ్వకుండా జాప్యం చేస్తుందని ఘట్కేసర్ కి చెందిన బాల నరసింహ ఈనెల 12న ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగిపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపించాలని కలెక్టర్ ఆదేశాలతో ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ సాబేర్ హాలీ మెమో జారీ చేశారు 24 గంటల్లోగా సమాధానం ఇవ్వాలని లేకపోతే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని మెమోలో పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డికి ఉద్యమకారుల కృతజ్ఞతలు

## డా. పెరుమాండ్ల రామకృష్ణ చైర్మన్

## ఉద్యమ కారుల ఫోరం

**హనుమకొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉద్యమ కారుల కృతజ్ఞత సమావేశ%శీ%లో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రతి ఉద్యమ కారునికి 250 గజాల స్థలం, అర్హతను బట్టి ఉద్యోగం , ఉద్యమ కేసులు ఎత్తివేత అతి తక్కువ వడ్డీకి రుణాలు, పెన్షన్ లు , తెలంగాణ ఉద్యమ కారులని గుర్తించటానికి కమిటీ వేయాలి, ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి, ఉద్యమ కారుల భవన్ ఏర్పాటు చేయాలి, ఉద్యమ కారులకు నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యం ఇవ్వాలి ఇంకా అన్ని రకాల అవసరాలు తెర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రేవంత్ రెడ్డి గారికి ఉద్యమ కారుల బాధలు తెలుసు కాబట్టి అన్ని రకాలుగా




ఆదుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కెసిఆర్ ఉద్యమ కారులకు ద్రోహం చేసారని మండిపడ్డారు. ఉద్యమ కారులందరు బిఆరెస్ నాయకులను ప్రతి ఊరిలో మీకు జరిగిన అన్యాయన్ని గూర్చి నిలదీయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ ఉద్యమ నాయకులు చిర్ర రాజు హనుమకొండ జిల్లా అధ్యక్షులు రవీందర్ భూపాలపల్లి అధ్యక్షులు గట్టన్నా ములుగు రాజు వరంగల్ రఫీఉన్నిసా అజిజ్ పాలకుర్తి ప్రభాకర్ వర్దన్నపేట రమేష్ పరకాల కిరిటీ ఘనపూర్ మహేందర్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి వివిధ జిల్లాల ఉద్యమ కారులు నాయకులు పాల్గొన్నారు.

# అగ్గిపెట్ట దొరకని హరీష్ రావు కాళేశ్వరం ఎలా రిపేరు చేస్తావ్

## కాళేశ్వరం అవినీతిలో హరీష్ రావుకు బాగం ఉంది

## హరీష్ రావు త్వరలోనే జైలుకు వెళ్లడం ఖాయం – డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్

**చిన్నకోడూరు ఫిబ్రవరి 15, అక్షిత న్యూస్ :**

తెలంగాణ ఉద్యమ సమయంలో పెట్రోల్ పోసుకున్న మంత్రి హరీష్ రావుకు అగ్గిపెట్ట దొరకలేదని, లక్షల కోట్ల అవినీతితో కాళేశ్వరం నిర్మిస్తే కృంగిన ప్రాజెక్టుని రిపేరు చేస్తానని చెప్పటం సిగ్గుచేటని డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ అన్నారు. నిన్న హరీష్ రావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కీ ప్రాజెక్ట్ రిపేర్ చేయడం చేతకాకపోతే రాజీనామా చేయాలనడం హాస్యస్పదామన్నారు కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కేసీఆర్, హరీష్ రావులు వృధా చేసి, దోచుకున్న విషయాన్ని సీఎం, మంత్రులు,ఎమ్మెల్యేలు, సంబంధిత అధికారులు ప్రాజెక్టు సందర్శిస్తే తప్పించుకుని తిరిగే కెసిఆర్, హరీష్ రావు లకు ప్రాజెక్టు గురించి మాట్లాడడం సిగ్గులేని తనానికి నిదర్శనం అన్నారు .సొంత నియోజకవర్గం లో రంగనాయక సాగర్, అన్నపూర్ణ సాగర్ లు ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఎందుకు కాలువలు తవ్విం చలేదని , చెరువులు కుంటలు ఎండిపోతున్న ఇన్ని రోజులు ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు . మొదలు మీ నియోజకవర్గంలో అన్ని చెరువులు,కుంటలకు నీరు వెళ్లే విధంగా కాలువలు తవ్వించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం హయాంలోనే కాలువలు తవ్వకుండా చెరువు కుంటలు నింపకుండ తప్పుడు లెక్కలు చూపిస్తూ ,తప్పుడు బిల్లులు పెడుతూ కోట్ల రూపాయలు దోచుకున్నారని మండిపడ్డారు. నీవు కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ చేస్తానని మాట్లాడడం నీ దివాలా కోరుతనానికి నిదర్శనం అన్నారు. మీ అవినీతితోనే కాళేశ్వరం ప్రాజెక్టు కనుమరుగా అయిపోతుందన్నారు .మొదట మీ నియోజకవర్గంలోని అన్ని చేరువులకు,కుంటలకు నీరు వచ్చే విధంగా కాలువ తవ్వించాలని డిమాండ్ చేశారు. నోరు ఉందని అవాక్కలు చవాకులు పేలితే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు స్కామ్ లో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ మరియు ఇతర దర్యాప్తు సంస్థలు త్వరలో రిపోర్ట్ ఇస్తాయని, ఇట్టి రిపోర్ట్ ఆధారంగా అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి అయిన హరీష్ రావు పై కేసు నమోదు చేయడం ఖాయమన్నారు.త్వరలోనే మాజీ నీటి పారుదల శాఖ మంత్రి అయిన హరీష్ రావు జైలుకు వెళ్లే రోజులు కూడా దగ్గర్లో ఉన్నాయన్నారు. ఈ



కార్యక్రమంలో మండల అధ్యక్షులు మీసం మహేందర్ ఉపాధ్యక్షులు సందబోయిన పరశురాములు యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొరిమిరాజు కాంగ్రెస్ పార్టీ అల్లిపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు మీసం రాజు. ఎన్ ఎస్ యు ఐ మండల ప్రధాన కార్యదర్శి ఉడుత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కావాలన్న హరీశ్ రావు మనసులో మాట బయటపడింది

## సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్.

**సిద్ధిపేట అక్షిత ప్రతినిధి.**



తెలంగాణ రాష్ట్రానికి సీఎం కావాలన్న తన మనసులోని మాటను సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు బయటపెట్టారని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఎద్దేవా చేశారు. సిద్ధిపేటలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో హరీశ్ రావుకు స్థానం లేదని తెలిసిపోయింది అని అందుకే బిఆర్ఎస్ పార్టీలో ఉంటే ఎప్పటికీ ఎమ్మెల్యే లేదంటే మంత్రి గానే ఉండిపోతారు అని ఇప్పటికైనా గుర్తించు కున్నరు అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో కేసీఆర్ లేదంటే కేటీఆర్ లు మాత్రమే సీఎం అవుతారని అన్నారు. మీరు చేసిన పాపాలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చక్కదిద్దుతున్నట్లు తెలిపారు. పదేళ్ల పాలనలో చేసిన అప్పులు. పాపాలు. అవినీతి సరిపోలేదని ఇంకా అధికారం కోసం ఆరాటపడుతున్నారు అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయడం కాదు ముందు సిద్ధిపేట ఎమ్మెల్యే గా హరీశ్ రావు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడీ హయాంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందడంతో పాటు అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థులు గెలిపించుకోలేక మీ పరువు కూడా పోతుందని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో మీరు చేసిన పాపాల చిట్టా అవినీతి అక్రమాలు డొల్లతనం అంతా బయటపడిందని ప్రజలన్నీ గమనిస్తున్నారని అన్నారు. అభివృద్ధి పేరిట కెసిఆర్ హయాంలో కల్వకుంట కుటుంబం మొత్తం లక్షల కోట్లు తిన్నారని అన్నారు. ఇప్పటికైనా మీరు చేసిన పాపాలు అవినీతి ఒప్పుకొని ప్రజల ముందు లొంగిపోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్ ఎన్ఎస్యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రశాద్. శ్రీకర్ దరిపల్లి అజయ్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

# మేడారం వెళ్లే భక్తులకు ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు

## బల్దియా ఇన్చార్జి కమిషనర్ రాధిక గుప్తా

**వరంగల్, అక్షిత బ్యూరో:**



మేడారం జాతరకు వెళ్ళే భక్తులకు నగరంలో ట్రాఫిక్ సమస్య కలుగకుండా ఏర్పాట్లు చేయాలని బల్దియా ఇన్చార్జి కమిషనర్ రాధిక గుప్తా అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో పోలీసు, జిడబ్ల్యూ ఎంసీ అధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశం లో సెంట్రన్ జోన్ డిసిపి అబ్దుల్ బారీ, ట్రైనీ ఐపీఎస్ పండరీ చేతన్ లతో కలిసి రాధిక గుప్తా పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ త్వరలో జరగబోయే మేడారం జాతరకు వెళ్లే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని ప్రధానంగా తాత్కాలిక బస్ స్టాండ్ల వద్ద తగినంత లైటింగ్ తో పాటు సిసి కెమెరాల ఏర్పాటు ఉండాలని, మహా నగర పరిధిలోని రోడ్లపై గుంతలు లేకుండా వెంటనే మరమ్మతులు చేయాలని, డ్రైన్స్ లకు కవర్ చేయాలని, పారిశుద్ధ్య నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణకు సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ పండరీ చేతన్, ఆర్డీఓ రమేష్, ట్రాఫిక్ ఏసీపీ భోజరాజు, ఇన్స్పెక్టర్లు సుజాత, శ్రీధర్, సీతా రెడ్డి, బల్దియ డిసిపి ప్రకాష్ రెడ్డి, ఈఈ సంజయ్ కుమార్, ఏసీపీలు ఖలీల్, శ్రీనివాస్ రెడ్డి తో పాటు డీ ఈలు రవికుమార్, రవి కిరణ్ ఏ ఈ హరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి లో విఆర్ ఆర్ గ్రీన్ మోటర్స్ ఎలక్ట్రిక్ బైక్ షోరూం ప్రారంభం

## –ఈ బైక్ షోరూం ప్రారంభించిన ఎస్సై తోట నాగరాజు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో పొడుగు రామరావు ఆవుల ప్రసన్న యజమాన్యంలో విఆర్ ఆర్ గ్రీన్ ఎలక్ట్రిక్ బైక్ షోరూం ను నేలకొండపల్బి ఎస్సై తోట నాగరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఏక్కువ మైలేజీ పర్యావరణ కాలుష్యం లేని ఎలక్ట్రీకల్ బైక్ లతో ఏన్నో ప్రయోజనాలు ఉంటాయన్నారు. ఎలక్టికల్ బైక్ ల వివరాలు మోడల్స్ వివరాలు తెలుసుకోని బైక్ నడిపారు. ఈ సంధర్బంగా పొడుగు రామరావు మాట్లాడూతూ నేలకొండపల్లి మండల ప్రజలకు మొట్ట మొదటీ ఎలక్ట్రీకల్ బైక్ షోరూం నేలకొల్పామని ఆందుబాటు ధరలతో పాటు పైనాన్స్ సదుపాయం కుడా కల్పిస్తామని ప్రారంభోత్సవ ఆఫర్ ధరలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మాజీ సర్పంచ్ మామిడి



వెంకన్న కొత్త కోత్తూరు మాజీ సర్పంచ్ వల్లాల రాధకృష్ణ విధ్యుత్ శాఖ ఏఈ రామరావు గ్రామ పెద్దలు తదితురులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.



# నడిగడ్డ తండాలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవం లో ఎమ్మెల్యే గాంధీ ..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

గురు వారం రోజున బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ వారి 285వ జయంతి ని నడిగడ్డ తండాలో గిరిజన సంక్షేమ సంఘం నడిగడ్డ తండా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు సద్గురు సేవాలాల్ మహారాజ్ 250సంవత్సరాల క్రితమే బంజారాలను జాగృతం చేసి సక్రమైన మార్గంలో నడవాలని చెడు అలవాట్లు మద్యం, మాంసాహారం మొదలగు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు అలాగే స్థిరనివాసం ఏర్పాటు చేసుకోవాలని అదికూడా అడవి ప్రాంతంలో చేరువు, ఏరు, నది వంటి సకల వసతులు చూసుకొని స్థిరనివాసం ఏర్పాటు చేసుకోవాలని బాల బ్రహ్మ చరిగా అఖండ భారత దేశం అంతా తిరిగి బంజారాలను జాగృతం చేసిన అధ్యాత్మకత కలిగిన సాక్ష్యత్తు విశ్వరుడి అవతారం అని బంజారా గిరిజనులు కొలుస్తారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ , మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ డాక్టర్ రాంసింగ్ , మోహన్ ముదిరాజ్ , బస్తీ వాసులు స్వామి నాయక్, తిరుపతి నాయక్, హన్మంతు నాయక్, సీతారాం నాయక్,తుకారాం నాయక్,దశరత్ నాయక్ గోపి నాయక్,లక్సమన్ నాయక్, కృష్ణ నాయక్, చందు, హరి నాయక్, ఈస్వార్, శ్రీను నాయక్, కృష్ణ నాయక్,సుధాకర్, కమలాకర్, ఈస్వార్,బాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు....

# నూతన మున్సిపల్ కమిషనర్‌గా తన్నీరు రమేష్

**చేర్యాల,ఫిబ్రవరి 15 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్ బదిలీ అయినందున, ఆయన స్థానంలో గురువారం నూతన కమిషనర్ గా తన్నీరు రమేష్ నాస్పూర్ మున్సిపాలిటీ నుండి చేర్యాల మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ జె ప్రభాకర్ మరియు కార్యాలయ సిబ్బంది కలిసి నూతన కమిషనర్ రమేష్ ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మొదటగా చేర్యాల పట్టణ అభివృద్ధి కి తోడ్పడుతానని, విధి నిర్వహణలో జంక్షన్



డెవలప్మెంట్ అభివృద్ధి పరచడం, ఇంటింటికి త్రాగునీటి సరఫరా అందించడం, శానిటేషన్ పనులను మెరుగుపరిచే విధంగా నా వంతు కృషి చేస్తానని అన్నారు. దీనికి అనుగుణంగా ప్రజల సహ కారం కూడా అవసరమై ఉన్నది తెలిపారు. ఇంటి పన్నులు, నల్లా పన్నులు, ట్రేడ్ లైసెన్సులు, బిల్డింగ్ పర్మిషన్స్ తీసుకొని పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలని కమిషనర్ కోరినారు.

# ధర్మబిక్షం జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

- పేటలో ఘనంగా కామ్రేడ్ ధర్మబిక్షం 102 వ జయంతి

- విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

ధర్మ బిక్షం జీవిత పుస్తకం లోని ప్రతి పేజీ ప్రతి మాట ప్రతి అక్షరం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 102 వ జయంతి సందర్భంగా గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ నవాబుపై ప్రజాసైన్యంతో తిరుగుబాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ధర్మభిక్షం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిజాం నవాబు పాలన కింద ఉన్న సూర్యాపేటలో విద్యార్థులకు హాస్టల్ పెట్టి వారికి విద్యాబుద్ధులతో పాటు సామాజిక చైతన్యాన్ని నేర్పించాడన్నారు. నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన ఘనత ఆయనదే అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఐ ఎమ్మెల్ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, గీత పనివారాల రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ములకలపల్లి రాములు,ఎ ఐ టి యు సి ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్ మట్టపల్లి సైదులు,ఖమ్మంపాటి రాము, దీ కొండ శ్రీనివాస్, రేగటి లింగయ్య, బూర రాములు, పోలగని రవి గోపగాని రవి వాడపల్లి గోపి పాల్గొన్నారు.

# క్యాలెండర్ అవిష్కరించిన బల్దియా ఇంఛార్జి కమీషనర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

మహానగరం నగరపాలక సంస్థ కమిషనర్ రాధిక గుప్తా చేతుల మీదగా ఐ ఎన్ టి యూ సి టేబుల్ క్యాలెండర్ 2024 ఆవిష్కరించారు. ఓఎస్ జెఏసి, ఐ ఎన్ టీ యూ సి జిల్లా అధ్యక్షులు పుల్ల రమేష్, గ్రేటర్ మున్సిపల్ సంఘం అధ్యక్షులు పాశం రవి యాదవ్, ఏకు సుధాకర్,అల్ ట్రేడ్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ.లేబర్ కోడ్లతో కార్మిక వర్గానికి ముప్పు వాటిల్లుతుందని కేంద్ర ప్రభుత్వం ప్రజాసమస్యలను, కార్మికవర్గ సమస్యలను గాలికొదిలేసి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తోందన్నారు.సంస్కరణల పేరుతో కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకు అనుకూలంగా ఉండే విధంగా శ్రామికుల శ్రమను దోచే విధంగా తయారు చేసి కార్మికులను కట్టుబానిసలుగా చేస్తోందని , ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుటకొరకై భారీ ర్యాలీ ప్రదర్శనలో కార్మిక వర్గం పాల్గొనాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చానిచ్చారు.ఓ ఎస్ జే ఏ సి నాయకులు సత్యం, కావటం సుధాకర్ , మెడకట్ల శివ కుమార్, గణేష్ ,మార్త సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల నేత జీవన్ సార్ చేతుల మీదుగా బీసీ చౌక్ పుస్తకావిష్కరణ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రముఖ బీసీ రచయిత డా.చింతం ప్రవీణ్ కుమార్ రచించిన బీసీ చౌక్ పుస్తకాన్ని మానవ హక్కుల నేత ప్రొఫెసర్ జీవన్ కుమార్ ఆవిష్కరించారు.గురువారం వరంగల్ లో ఒక ప్రైవేట్ కార్యక్రమంలో భాగంగా ఆయన ఈ పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజల కోసం రాసిన ప్రజల్లోకి వెళ్లడం సంతోషకరమైన విషయమని బీసీల కోసం ఒక శాస్త్రీయబద్ధమైన ఆలోచన చేయాల్సిన అవసరం పౌరసమాజం పైన ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రచయితను అభినందించారు. ఈ కార్యక్ర మంలో ప్రముఖ బహుజన నాయకులు బత్తుల సిద్దేశ్వర్, బండి మొగిలి,సాయిని తదితరులు పాల్గొన్నారు.

# మతం పేరుతో ప్రభుత్వ ఆస్తులు అమ్ముతున్న బిజెపి... ప్రశ్నిస్తే అరెస్టులు

- పన్నులు తీసుకుంటున్న ప్రభుత్వాలు ప్రజలకు కనీస సౌకర్యాలు అందించాలి

- ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మతం పేరుతో ప్రభుత్వ ఆస్తులు అమ్ముతుందని ఇదేమిటని ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తుందని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డే సుధాకర్ అన్నారులి ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో సామాన్యుడి సమరభేరి కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక తిరుమల గ్రాండ్ లో ఏర్పాటు చేసిన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో వనరులు ఎన్నో ఉన్న పేదరికం పెరుగుతుందని ఇందుకు కారణం అవినీతి అని దాన్ని సమూలంగా నిర్మించేందుకు ఆప్ ఆవిర్భవించింది అన్నారులి నలుగురితో మొదలైన ఆప్ కోట్లాదిమందితో నేడు రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉండి జాతీయ పార్టీగా ఎదిగిందన్నారు. ప్రజల ఓట్లతో గెలిచి ప్రజల నుంచి పన్నులు వసూలు చేస్తున్న ప్రభుత్వాలకు ప్రజల అవసరాలు తీర్చాల్సిన బాధ్యత ఉంటుందన్నారు.లి ప్రభుత్వ ఆస్తులు అమ్ముతున్నారని ప్రశ్నించినందుకు ఢిల్లీలో ఆప్ మంత్రులు సిసోడియ, సత్యేందర్ సింగ్ లపై దాడులు చేయించి ఒక్క రూపాయి పట్టుకోకున్న వారిని అక్రమంగా జైల్లో పెట్టారని ఆరోపించారు. సామాన్యుల కోసం పోరాడే వారిని జైల్లో పెట్టిన భయపడేది లేదని ప్రజా సమస్యలపై తమ పోరాటం ఆగదన్నారు.లి ప్రజలకు కావలసిన కనీస సౌకర్యాలైన ఉచిత విద్య, వైద్యం కోసం ఆప్ శక్తి వంచన లేకుండా పోరాడుతుందన్నారు. అనంతరం సూర్యాపేట జిల్లా కేంద్రంలో రైల్వే స్టేషన్, మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, ఉచిత బస్సుల్లో మహిళా ప్రయాణికులకు రక్షణ కల్పించాలని తీర్మానం చేశారు.లి అంతకుముందు రైతు బజార్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆప్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి సూరారపు పరీక్షన్ రాజు, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, జిల్లా అధ్యక్షులు ఇందారపు రాజ మల్లయ్య, మహిళా అధ్యక్షురాలు మమత, నల్లగొండ జిల్లా అధ్యక్షులు కూతుబుద్దిన్, మహిళ నాయకురాలు అనూషతో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ చూపిన మార్గం నిత్య అనుసరణీయం

## నల్లమోతు భాస్కర్ రావు






**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం నిత్య అనుసరణీయం అని మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పేర్కొన్నారు. ఆ మహనీయుడి 285వ జయంతి సందర్భంగా గిరిజన సోదరీసోదరమనులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించి వారిని ఘనంగా గౌరవించుకున్నామని అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మహాభోగ్ బండార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రావు పాల్గొన్నారు. గిరిజనుల అభ్యున్నతి కోసం బీఆర్ఎస్ సర్కార్ విశేషంగా కృషి చేసిందన్నారు. గిరిజనులకు విద్య, వైద్య రంగాల్లో రిజర్వేషన్ కల్పించడంతో పాటు గిరిజనులకు రాజకీయ రంగంలో కూడా ఉన్నత కొలువులు ఇచ్చి గౌరవించిందన్నారు. దశాబ్దాలకు పైగా అభివృద్ధికి నోచుకోని గిరిజన తండాలను యుద్ధప్రాతిపదికన అభివృద్ధి చేసిందన్నారు. గిరిజన తాండాలకు పక్కా రోడ్లు, పాఠశాలలు, ఆస్పత్రులు, విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. మిర్యాలగూడ పట్టణ నడిబొడ్డున 1 కోటి 20 లక్షల రూపాయలతో సంత్ సేవలాల్ భవనాన్ని కూడా ఏర్పాటు చేసుకున్నామని ఈ సందర్భంగా భాస్కర్ రావు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి, దామరచర్ల జడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిట్టిబాబు నాయక్, ఎంపీటీసీ వీర నాయక్, కుర్ర కాంతి, మండల విద్యాధికారి బాలాజీ నాయక్, తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర కృష్ణకాంత్ నాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బానవత్ సైదులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడ్ తిరుపతి నాయక్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ధర్మా నాయక్, వెంకన్న నాయక్, రవి నాయక్, ఉద్యోగులు భీమ్లా నాయక్, బాబు సింగ్ నాయక్, నాణిక్య నాయక్, సేవియా నాయక్, కృష్ణ నాయక్, ఉప్పల శ్రీనివాస్, కిరణ్ కుమార్ రెడ్డి, గుండా శ్రీనివాస్, సతీష్, రాజు, శ్రీకాంత్, వెంకన్న, హేమానాయక్, హరినాయక్, విద్యచందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

